నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
సోమవారం | మార్చి 24, 2025 | www.navatelangana.com

ఘనంగా ప్రీతం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మెన్ నగరిగరి ప్రియతమ్ జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం చిట్యాల కనకదుర్గ అమ్మవారి గుడిలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ డిపార్ట్మెంట్ డిస్ట్రిక్ట్ చైర్మెన్ బోడ స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బోడ ప్రభాకర్, పెరికె హరి ప్రసాద్, పెరికెఆంజనేయులు,కురుపాటి గణేష్,లింగయ్య,యాదయ్య,మేడి శ్రీను, చిరుమర్తి ఉపేందర్, రాజు, కుడుతల నాగరాజు ,ఆంజనేయులు, గద్దపాటి రమేష్, చింతా విజయ్ కుమార్, బోడసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపడి రెండు ఆవులు మృతి

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ మండలం కాచారంలో పిడుగుపడి రెండు పాడి ఆవులు మృతి చెందిన ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నిరుపేద రైతు అబ్బనోని నాగయ్యకు రెండు పాడి ఆవులు శనివారం రాత్రి సమయంలో అకస్మాత్తుగా వచ్చిన ఈదురు గాలులు, ఉరుము మెరుపులతో కూడిన స్వల్ప వర్షంతో పాటు పిడుగు పడింది. దీంతో చెట్టుకు కట్టేసి ఉన్న రెండు ఆవులు పిడుగుపాటుకు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. ఆవుల విలువ దాదాపుగా 1 లక్ష 20 వేల రూపాయలు ఉంటుందని, రైతు అబ్బనోని నాగయ్య కు ఆవులే జీవనాధారం అని గ్రామస్తులు తెలిపారు. బాధితునికి ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించాలని గ్రామస్తులు కోరారు. బాధితుడు నాగయ్య, అతని కుటుంబ సభ్యులు బోరున విలపిస్తూ అప్పుచేసి ఆవులను కొంటె చివరికి దు:ఖమే మిగిలిందని, తమ జీవనాధారం లేక జీవించే పరిస్థితిని కోల్పోవడం బాధగా ఉందని కన్నీటి పర్యంతమయ్యారు.

దేశస్వాతంత్ర్యం కోసం ఉరితాళ్లను ముద్దాడిన
విప్లవవీరుడు భగత్‌సింగ్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

దేశ స్వాతంత్ర్యం కోసం ఉరితాళ్ళను ముద్దాడిన విప్లవవీరుడు భగత్‌సింగ్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు.చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లిగ్రామంతో పాటు మండలకేంద్రంలో ఆదివారం సీపీఐ(ఎం),డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్థంతి సందర్భంగా బారీ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు.సెంటర్‌లో బహిరంగ సభ జరిపారు. అంతకుముందు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా చిన్న వయసులోనే దేశ వ్యాప్తంగా పోరాట స్పూర్తిని రగిలించిన భగత్ సింగ్,రామ్ గురూ,సుఖ్ దేవ్‌ల ధైర్య సాహసాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ కులమతాలకతీతంగా వయసుతో నిమిత్తం లేకుండా స్నేహ సంబంధాలు పెంపొందించే విద్యార్థులు, యువతీ యువకులు చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారన్నారు.కానీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.జిట్ట నగేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య,మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగుస్వామి, మండల పార్టీ నాయకులు అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, లడే రాములు,నెలికంటి నర్సింహా, కల్లూరి కుమారస్వామి, మెట్టు నర్సింహా, గుడిసె లక్ష్మీనారాయణ, డివైయఫ్ఐ నాయకులు పంది నరేష్, మెట్టు పరమేష్, వడ్డగాని మహేష్, పాలమాకుల అర్జున్,జిట్ట రమేష్, కిరణ్, సాయి, వివిధ ప్రజా సంఘాల నాయకులు రుద్రారపు పార్వతమ్మ, దేశబోయిన లింగస్వామి, కోనేటి రాములు, ఇద్దయ్య, నాగయ్య, మారయ్య, సురేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటమే భగత్‌సింగ్‌కి ఇచ్చే నిజమైన నివాళి అని డివై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ అన్నారు. భగత్ సింగ్ 94వ వర్థంతిని పురస్కరించుకొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ప్రపంచాన్ని అధ్యయనం చేయాలి లేకపోతే పిడివాదం వైపుకు వెళ్తారని చెప్పారు. ఆర్ఎస్ఎస్ బీజేపీ భావజాలు నేటి యువతను చందస భావాల వైపు తీసుకెళ్తుందని, శాస్త్రీయ దృక్పథంతో శాస్త్రీయ భవాలతో యువత ముందుకు రావాలని సైన్స్ని విశ్వాసంలో తీసుకోవాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎఫ్ ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్, సైదా నాయక్, డివై ఎఫ్ ఐ పట్టణ అధ్యక్షకార్యదర్శులు వదుద్, పల్లా బిక్షం, ఐద్వా జిల్లా నాయకురాలు పాదురి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న,నాయకులు రవన్న,నాగరాజు, శ్రీను,రవి, మోహన్, రంగా,తదితరులు పాల్గొన్నారు.

చండూరు: షాహిద్ భగత్‌సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్థంతి సందర్భంగా మండలకేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ(ఎం) చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు మొగుదాల వెంకటేశం,చిట్టిమల్ల లింగయ్య, కంచర్ల అంజయ్య, ఈరటి వెంకటయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కత్తుల సైదులు,స్వామి, తదితరులు పాల్గొన్నారు.



భగత్ సింగ్ చరిత్ర ఒక జీవిత విప్లవం

మునుగోడు: భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్ చరిత్ర ఒక జీవిత విప్లవం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మండలకేంద్రంలో భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖదేవుల 94 వర్ధంతి సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. సిపిఎం కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. బ్రిటిష్‌లను తరిమికొట్టడమే కాదు, దేశంలో సమానత్వాన్ని, న్యాయవ్యవస్థను, ప్రజాస్వామ్యాన్ని తెచ్చుకోవడమని "ఇంకలాబ్ జిందాబాద్" అనే నినాదం, ఆయన సమాజ మార్పు కోసం చేసిన తపనకు ఒక నిదర్శనమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్ , వరికుప్పల ముత్యాలు, యాసరాణి శ్రీను, వేముల లింగస్వామి, యాట యాదయ్య, కట్ట లింగస్వామి, పగిళ్ల మధు, చికూరి బిక్షం, పగిళ్ళ పరమేష్, యాసరాని వంశీకృష్ణ, వంటపాక అయోధ్య, యట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : భగత్‌సింగ్ వర్థంతి పురస్కరించుకొని ఆదివారం శాలిగౌరారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య మాట్లాడుతూ భగత్‌సింగ్ ఉద్యమ స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కన్వీనర్ బట్ట సైదులు, నాయకులు తేలుకుంట్ల జగన్, సిరిపంగి అంజి, గుండ్లపల్లి వెంకన్న, చలకాని అంజి, కల్లూరు లింగయ్య, డెంకెల లింగయ్య, బట్ట కరుణాకర్, అరవింద్‌లు పాల్గొన్నారు.

దేవరకొండ : భగత్‌సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగ వెంకటేష్ పిలుపునిచ్చారు. ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా దేవరకొండ మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాజేష్, తరుణ్, దత్తు, గాంధీ, ఆర్.శ్రీకాంత్, ప్రదీప్, హనుమ, ఎం శ్రీకాంత్, నగేష్,శేషి, మనోహర్, భాను, అశోక్, ఆంజనేయులు, శంకర్, శివ, గణేష్, మహేందర్, అఖిల్, అన్వేష్, సందీప్, సుందర్, జామిర్, శోభన్, ఫెరోజు, అక్బల్, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ల వర్ధంతిని నాంపల్లి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ నేటి యువత భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం), ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, నాయకులు గాదపాక మధు పెరుమాండ్ల రాజు కృష్ణయ్య పాండు యాదగిరి భాస్కర్ సైదులు వెంకటేష్ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి: భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు, యువత సన్మార్గంలో ప్రయాణిస్తూ, చెడు వ్యసనాలపై, మత్తు పదార్థాల నిర్మూలనకు ఉద్యమించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య అన్నారు. ఆదివారం భగత్‌సింగ్ వర్థంతి సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ధర్మపురం దేవయ్య, ఆర్.సత్యనారాయణ చారి, ఆర్.వెంకులు, బుచ్చయ్య పాల్గొన్నారు.

హాలియా: అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో ఆదివారం పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్‌దేవ్‌ల వర్థంతి కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్య వాదుల బారినుండి భారత దేశ స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసి తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉరి కొయ్యను ముద్దాడి అమరులైన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల త్యాగం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఏఎస్ఐ యడవెల్లి సోమశంకర్, మాజీ జాతీయ కబడ్డీ క్రీడా కారులు యడవెల్లి రాంబాబు, ఫిజికల్ డైరెక్టర్ చనగళ్ల యల్లయ్య, మాజీ వార్డు సభ్యులు, యడవెల్లి సైదులు,చనగళ్ల శ్రీనివాస్, యడవెల్లి రమేష్, యడవెల్లి సునీత, యడవెల్లి విజయ్, యడవెల్లి మణి తేజ్,మేగావత్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

భగత్ సింగ్ త్యాగం మరువలేనిది.. భగత్ సింగ్ త్యాగం మరువలేనిదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవుతా సైదులు అన్నారు. హాలియాలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు రేబెల్లి వెంకటేశ్వర్లు నాయకులు లింగయ్య, ముసలయ్య, యాకోబు, గోపి, ముత్తయ్య తదితరులున్నారు.

మఠ్రిగూడ: భగత్ సింగ్ వర్ధంతిని ఆదివారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ ఆధ్వర్యంలో అదేవిధంగా మఠ్రిగూడ టౌన్ మాజీ సర్పంచ్ వెంకటంపేట బాలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు ఆకుల రఘుమయ్య, సీపీఐ(ఎం) మండల నాయకులు సల్వోజు రామలింగాచారి, దామెర లక్ష్మి,రాఘవేంద్ర, వెంకటయ్య, ఉప్పునూతల పులేందర్, ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి పొట్ట అశోక్, పల్లె మల్లేష్ ఈద రాములు, పెద్ద అంజయ్య, పగడాల లింగయ్య, బాబా, సోనీ, శేష గిరి, శేఖర్, రవి, గిరి, మహేష్, మేతరి యాదయ్య పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత మతోన్మాదంపై పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగా వెంకటేష్, ఎస్ఎఫ్ఐ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రమావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలో, కొండమల్లేపల్లి పట్టణంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు రాకేష్, పూజ, నందిని, మంజుల, హారిక, రూప ,తరుణ్, దత్తు, గాంధీ, శ్రీకాంత్, ప్రదీప్, హనుమ, శ్రీకాంత్ ,నగేష్, మనోహర్, భాను, అశోక్, ఆంజనేయులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన కేంద్రం పనులను త్వరగా పూర్తి చేయాలి

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



విజ్ఞాన కేంద్రం పనులను త్వరగా పూర్తి చేయాలని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో నిర్మాణంలో ఉన్న విజ్ఞాన కేంద్రం భవనాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి రైతులకు మహిళలకు ఆధునిక వ్యవసాయం పైన శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా యువతి యువకులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాములు నిర్వహించి వారి స్వయం ఉపాధికి బాటలు వేయాలని తెలిపారు. భవన నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు కంచర్ల అనంతరెడ్డి అధ్యక్షులు అనుముల మధుసూదన్‌రెడ్డి మాజీ కౌన్సిలర్ షాగా జలంధర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, నరసింహరెడ్డి, శ్రీరామ్ రెడ్డి ఇంద్ర సేనారెడ్డి, వెంకటరెడ్డి, నరేందర్‌రెడ్డి, ఎర్ర మాల వెంకట్ రెడ్డి ఉన్నారు.

పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి



- సీఎంకు లేఖపై సంతకాల సేకరణ
- 24న ఆర్డీఓ ఆఫీస్ ముందు ధర్నా

నవతెలంగాణ-క్లాక్‌టవర్

పట్టణాల్లో భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు కోసం 2025-26 బడ్జెట్లో నిధులు కేటాయించాలని పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని 11,44వ వార్డు ఇందిరమ్మ కాలనీ ఆనంద్ నగర్ లలో బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రి లేఖపై పట్టణ పేదలతో మార్చి 16న సంతకాల సేకరణ, మార్చి 24 ఆర్‌డీఓ ఆఫీస్ ముందు జరుగు ధర్నా జయప్రదం చేయాలని గ్రూప్ మీటింగ్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టం ప్రవేశపెట్టి 20 రోజులు పని వెళ్లిన భూమిలేని పేద వారికి సంవత్సరానికి రూ.12,000 వేయడం జరుగు తుందన్నారు. 2013 కు పూర్వం నల్గొండ పట్టణంలో ఏడు గ్రామపంచాయతీలు విలీనం చేశారని,తద్వారా ఉపాధి హామీ పని కోల్పోవడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పొందలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పట్టణాల్లో విలీనం చేసిన గ్రామాలు, వ్యవసాయ ఆధారిత శివారు ప్రాంతాలలో నివాసం ఉంటున్న భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయడానికి 2025-26 బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ, ఊట్కూరి మధుసూదన్‌రెడ్డి, మన్యంచల్క శాఖ కార్యదర్శి సీత వెంకటయ్య, పట్టణ పేదల సంఘం నాయకులు ఫాతిమా, కృష్ణ, సైదమ్మ, సుల్తాన్ , సరస్వతి, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



గార్లపాటి ఉదయ్ కిరణ్ హిమబిందు దంపతుల కుమార్తె వేదశ్రీ శ్రీవాత్సవ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకులు ధీరావత్ హన్యానాయక్‌కు 100 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది తడకమల్ల రామరంగారావు మాట్లాడుతూ అనాథ పిల్లలు, వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలకు అందిస్తున్న సహకారం వెలకట్టలేనిది లేనిది అన్నారు. అనాథ చిన్నారులు దాతలు అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీదేవి, రమాబాయి, చిన్నారులు పాల్గొన్నారు.

గీత కార్మిక కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి గీత కార్మికుడు రాచకొండ యాదయ్య ఇటీవల తాటి చెట్టు పై నుండి కింద పడి గాయపడ్డాడు. విషయాన్ని కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ ద్వారా కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ప్రతినిధి నాటి గణేష్‌కు తెలియజేయగా యూఎస్ఏలో ఉంటున్న అసోసియేషన్ సభ్యులు అందించిన రూ.10 వేల ఆర్థికసాయాన్ని ఆదివారం బాధితుడు భార్య రాచకొండ పార్వతమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బల్గూరి వెంకన్న, గునుగుంట్ల బుచ్చి రాములు, కొప్పుల అంజయ్య పొడిచేటి వీరయ్య, పల్స వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌లో దాసి సుదర్శన్ చిత్రకళానిలయం ఏర్పాటు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్‌లో ఏప్రిల్ 1న దాసి సుదర్శన్ చిత్రకళా నిలయం ఏర్పాటు చెయ్యనున్నారు. దీనితోపాటు జాతీయ అవార్డు గ్రహీత దాసి సుదర్శన్ మొదటి వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభను నిర్వహించనున్నారు. ప్రముఖ చిత్రకారుడు జాతీయ అవార్డు గ్రహీత, చిత్రకారుడు, సీనియర్ జర్నలిస్ట్, సాహిత్య సాంస్కృతిక కళా రంగాల నిపుణుడు, దాసి సినిమా కాస్ట్యూమ్ డిజైనర్ పిట్టంపల్లి సుదర్శన్ మరణించి ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా ఏప్రిల్ 1న సాగర్లో ఆయన నివాసంలో ఆయన ఇంటిని కళాకారులు చిత్రకారులు,సాహిత్య సాంస్కృతిక రంగాల కేంద్రంగా సాగర్లో స్థిర స్థాయిగా నిలిచిపోయేలా సుదర్శన్ సార్ స్మారక భవనాన్ని ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఏప్రిల్ ఒకటి 2024లో అమరుడైనటువంటి పిట్టంపల్లి సుదర్శన్ జ్ఞాపకార్థం నాగార్జునసాగర్ లో ఏప్రిల్ 1న సంస్మరణ సభను సహచర మిత్రులు, చిత్రకారులు, సాహిత్యకారులు కలిసి దాసి సుదర్శన్ స్మారక కమిటీగా ఏర్పడి ఆయన గృహాన్ని చిత్రకళా నిలయంగా మార్చటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం నాగార్జునసాగర్ ఆయన నివాసం ముందు చిత్రకారులు కళాకారులు కవులు రచయితలు కలిసి సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 1న జరిగే ఆయన సంస్కరణ సభ తదుపరి చిత్రకళ నిలయం ప్రారంభానికి జిల్లాలోని రచయితలు, కవులు, కళాకారులు, ఆర్టిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో సదస్సు నిర్వాహకులు ప్రముఖ కార్టూనిస్ట్ నర్సింగ్ మట్టి మనుషుల వేదిక కన్వీనర్ పాండురంగారావు, సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం జిల్లా కన్వీనర్ కస్తూరి ప్రభాకర్, కళాకారులు విజయ్, వెంకట్ రమణ, కిరణ్, స్థానిక జర్నలిస్టు ప్రసాద్, అజయ్,వంశీ పాల్గొన్నారు.

మిర్యాలగూడ యువకునికి నేవీలో ఉద్యోగం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు కమల్ కుమార్ కుమారుడు అభిషేక్ 19 ఏండ్ల అతి చిన్న వయసులో ఇండియాన్ నేవీ ఉద్యోగానికి ఎంపికయ్యారు. రామయ్య డిఫెన్స్‌లో ఇంటర్ పూర్తి చేసిన అనంతరం గత జూలై మొదటి వారంలో ఆలిండియా నెవీ ఎస్-ఎస్ఆర్ ఎంట్రన్స్ టెస్ట్ రాయగా మార్చి నెలలో ఫలితాలు రావడంతో అభిషేక్ ఇండియన్ నెవి సీనియర్ సెకండరీ రిక్రూట్ అయ్యారు. ఏప్రిల్ 7న ఒడిసాలోని ఐఎన్ఎస్ చిలకలో రిపోర్టు చేయాల్సి ఉంది. ఇండియన్ నేవీకి అభిషేక్ ఎంపిక కావడంతో రామయ్య డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ రామయ్య, శ్రీనివాస్, శంకర్, గుడి చైర్మెన్ శ్రీనివాస్, రంగయ్య, సక్కుబాయ్ రాజలక్ష్మి, తల్లిదండ్రులు, బంధువులు అభినందిస్తూ సన్మా నించారు. ఈ సందర్భంగా రామయ్య డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ రామయ్య మాట్లాడుతూ తమ డిఫెన్స్ అకాడమీ నుంచి ప్రతి ఏడాది అత్యధిక సంఖ్యలో ఇండియన్ నేవీ, ఆర్మీ, ఎంపికవుతున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం అభిషేక్ తో పాటు మరో ఆరుగురు నేవీకి ఎంపికైనట్లు తెలిపారు. డిఫెన్స్ అకాడమీలో ఒక సంవత్సరం జాబ్ కోర్సు ఎంచుకున్న ప్రతి ఒక్కరికి జాబ్ గ్యారంటీ అన్నారు. ఇండియన్ నేవీకి ఎంపిక కావడానికి అభిషేక్ చాలా కష్టపడ్డాడని సహకరించిన తల్లిదండ్రులకు దన్యవాదాలు తెలుపుతూ అభిషేక్‌ను ప్రత్యేకంగా అబినందించారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ ఉపవాస దీక్షలు

- అన్ని వర్గాల ప్రజలకు చేరువగా జనయేత్రి ఫాండేషన్ సేవలు
- ముస్లిములకు రంజాన్ కిట్లు పంపిణీ

డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ముస్లిం సోదరసోదరీమణులంతా రంజాన్ ఉపవాస దీక్షలను భక్తి, శ్రద్ధలతో నిర్వహించుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఆకాంక్షించారు. జనయేత్రి ఫౌండేషన్ సేవలు అన్ని వర్గాల ప్రజలకు చేరువ అవుతున్నందుకు గర్వంగా, ఆనందంగా ఉందన్నారు. మిర్యాలగూడ పట్టణంలో జనయేత్రీ ఫౌండేషన్ కార్యాలయం ఆవరణలో ముస్లిం సోదర, సోదరీమణులకు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఆదివారం 120 నిరుపేద కుటుంబాలకు రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కుల మతాలకతీతంగా ఉభయ రాష్ట్రాలలో ఉన్నటువంటి జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు సహకరించిన ప్రతి ఒక్కరికి శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా జనయేత్రీ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ పల్లె కిషోర్ కుమార్, ముస్లిం మత పెద్ద ముఫ్తి ఇమ్రాన్, నల్గొండ జిల్లా కార్యదర్శి తాజ్ బాబా గారు నల్గొండ జిల్లా కు కాబోయే మహిళా అధ్యక్షురాలు జరీనా కాబోయే నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమరోజు యాదగిరి, అమీర్ అలీ , షాహిర్ రఫీ సీతారాం అభిరేండ్ల సందీప్, ఫహీం రషీద్, రుబీనా రుహీన, జరిన ,సన, మేఘన షంషు, సుబ్రహ్మణ్యం, సాదిక్, రోహిద్, సూర్యాపేట జిల్లాకు కాబోయే వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.



నిబద్ధతకు నిలువెత్తు దర్పణం

నిబద్ధత, అంకిత భావంతో సేవలందించడంలో డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటారని జనయేత్రీ ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు పల్లె కిషోర్ కుమార్ గారు తెలిపారు. మరొక ముఖ్య అతిథిగా హాజరైన ముస్లిం మత పెద్ద ముఫ్తి ఇమ్రాన్ మాట్లాడుతూ ఓ వైపు వృత్తి ధర్మాన్ని నిబద్ధత, అంకితభావంతో నిర్వర్తిస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ప్రశంసించారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో వందలాది కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను, మందులను పంపిణీ చేశారు.. ఆపదలో ఉన్న అభాగ్యులకు అపద్బాంధవుడయ్యారు. సరస్వతీ పుత్రులకు తన వంతుగా ఆర్థిక సహకారం అందజేస్తూ విద్యా వ్యాప్తికి అదేవిధంగా ప్రతి నెల పరిసర ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పట్టణములోని ప్రముఖ వైద్యులచే సామాన్యులకు అందుబాటులో వైద్యాన్ని అందజేయడానికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ నిరాశ్రయులకు నిస్సహాయులకు నిర్భాగ్యులకు ఎంతో కొంత సహాయ సహకారాలు అందిస్తూ మానవ జన్మకు సార్థక చేసుకోవాలని తెలియజేశారు .

ఎండిపోయిన వరి పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్నవెంకులు

నవతెలంగాణ-కేతెపల్లి



ఎండిపోయిన పంట పొలాలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్నవెంకులు డిమాండ్ చేశారు. ఆదివారం కేతేపల్లి మండలం కొండకిందిగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఎండుతున్నటువంటి వరి పొలాలను సీపీఐ(ఎం) మండల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ మూసీ కుడికాలువకు పైభాగాన ఉన్నటువంటి గ్రామాలు చెరువులు కుంటలు ఎండిపోయి నీటి ఎద్దడితో భూగర్భ జలాలు అడుగంటి బోర్లలో నీరు లేక పొలాలు ఎండిపోతున్నాయని అని అన్నారు. ఎకరానికి రూ.30 వేలు రైతు ఖర్చు చేసి తీరా పంట చేతికి వచ్చే టైములో వరిచేలు నిలువునా ఎండిపోతున్నాయని, దీనితో రైతులు ఆందోళన గురి అవుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వరి పొలాలు ఎండిపోయిన రైతులకి ఎకరానికి రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, మండల నాయకులు అల్లి ప్రభాకర్, వంగూరి వెంకన్న, పాల్వాయి కేశవులు, పేరిక మల్లయ్య, గుండాల పుల్లమ్మ వెంకట్ రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-నకిరేకల్

మూడ యాదగిరి జ్ఞాపకార్థం ఆదివారం తాటికల్ శివారులోని లయన్స్‌క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.అనంతరం వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు దునుక విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, దునక శోభ శేఖర్, రావిరాల కవిత అశోక్, చౌగోని నాగ నాగేష్, రావిరాల అశోక్, నారాయణ పాల్గొన్నారు.

లిటిల్ సోల్జర్స్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నకిరేకల్

నల్లగొండ పట్టణంలోని వెంకట రమణ కాలనీకి చెందిన గుత్తేటి మహేష్ రజితల కుమార్తె శ్రీ నైనిక అనారోగ్యంతో బాధప డుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం నకిరేకల్ పట్టణానికి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు ఆదివారం వారి ఇంటికి వెళ్లి రూ.18,200ల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవర నరేష్, గుండు విక్రమ్, నాని, సైదులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి వాహన సేవ పీట బహూకరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఆదివారం రోజు ఉదయం శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంనార్కట్ పల్లి నందు చెరువుగట్టు దేవాలయ మాజీ చైర్మెన్, ఎంపీటీసీ మేకల అరుణ రాజిరెడ్డి దేవాలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి వాహన సేవపీటను బహూకరించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మెన్, సభ్యులు రాజిరెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల పరిధిలోని నాయిన వానికుంట తండ గ్రామానికి చెందిన రమావత్ కృష్ణ గత ఐదు రోజుల క్రితం విద్యుత్ శాఖతో మృతి చెందారు. పేదకుటుంబం కావడంతో తండాలోని వాసులు, యువకులు అంతా కలిసి ఎవరికీ తోచిన విదంగావారు రూ.10 వేలను రమాత్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో మృతుని భార్య జ్యోతికి అందజేశారు.

సీసీరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మండలం వల్ల భాపురం, పాలెం గ్రామాలలో ఎమ్మెల్యే వేముల వీరేశం నిధులతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణపనులకు మార్కెట్ చైర్మెన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వరరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు, నకిరేకంటీ ఏసుపాదం, గాధగోని కొండయ్య డి.సోములు, నకిరేకంటి నరేందర్, గోవిందరాజు సామ రవీందర్ రెడ్డి, పీఆర్ డీఈఈ కొండయ్య, ఏఈఈ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | మార్చి 24, 2025 | www.navatelangana.com

ఎస్సీ, బీసీ బిల్లుల ఆమోదం పట్ల హర్షం



నవతెలంగాణ-మోతె

ఎస్సీ, బీసీ బిల్లుల ఆమోదం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండల పరిధిలోని సిరికొండ గ్రామశాఖ ఆధ్వర్యంలో సీఎంతో పాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యా ఉద్యోగ నియమకాల్లో స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచుతూ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు నందిగామ కృష్ణారెడ్డి మండల యూత్ అధ్యక్షులు వెలుగు వీరన్న ఏ గణేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నీరు లేకపోతే మానవుని మనుగడలేదు



నవతెలంగాణ-సూర్యాపేట

నీరు లేకపోతే మానవుడికి మనుగడ లేదని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రముఖ న్యాయవాది, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు జే.శశిధర్ తెలిపారు. ప్రపంచ జల సంరక్షణ దినోత్సవం సందర్భంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కోర్టు చౌరస్తా నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందిస్తూ ఇంకుడు గుంతల ఏర్పాటు, నీటి సంరక్షణకై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వర్షాకాలంలో వచ్చిన ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి భూమిలో నీరు ఇంకే విధంగా ఏర్పాటు చేసుకోనీ , నీటి సాంద్రతను పెంపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షులు ముప్పారపు నరేందర్, కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, సభ్యులు వందనపు శ్రీదేవి, మాడిశెట్టి శ్రీనివాస్, సోమ హేమమాలిని, దారం శ్రీనివాస్, దేవరశెట్టి నాగరాజు, కొక్కుల సంపత్, బంగారు పద్మ పాల్గొన్నారు.

మెట్ట రైతులకు.. కలిసిరాని కాలం

- పంటలు లేక ఆగమాగమైన రైతులు
- నీటి ఎద్దడితో ఎండిన వరి పంటలు
- మిర్చి, కంది పంటలకు ధరలు కరువు



నవతెలంగాణ-మునగాల

నాన్ ఆయకట్టు రైతుల ఈ ఏడు ఆగమాగం అయ్యారు. ఈ యాసంగిలో సాగు చేసిన వరి పంటలు నీ టి ఎద్దడి కారణంగా ఎండిపోయా యి.మరో వైపు పంటలకు సరైన ధరలు రాక తిప్పలు పడుతున్నా రు.దీనితో పాటు పత్తి మిర్చి కంది పంటలకు వాతావరణ పరిస్థితులు అనుకూలించక దిగుబడులు కూడా బాగా తగ్గిపోయాయి. పం టల పై సస్యరక్షణ చర్యలకు కొర కు అధికం ఖర్చులు చేస్తున్నారు. పెట్టుబడులు గణనీయంగా పెరిగి రైతులు నష్టాల పాలౌతున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పంటల కు ధరలు రావటం లేదని రైతులు తెలుపుతున్నారు.అయి

నా సరే రేయిన పగలక అనేక ర కాల తిప్పలు పడ్డా ఫలితం దక్క టం లేదని రైతులు పేర్కొంటున్నా రు.పండిన పంటలకు మాత్రంగి ట్టుబాటు ధరలు రాక కష్టాలు పడుతున్నారు. చేసిన అప్పులు తీర టం లేదు.అసలుకు వడ్డీలు ఒకటికి రెండుగా వడ్డీలు పెరిగి పోయి దివాళా తీస్తున్నారు.ఆయకట్టు రైతులను మినహాయిస్తే మెట్ట రై తుల పరిస్థితి దయనీయంగా మా రింది.కాలం కలిసి రాక పంటలు పండక చేసిన గిట్టుబాటు ధరలు రాక చేసిన అప్పులు తీరక రైతు లు సతమతమౌతున్నారు.

పడిపోయిన మిర్చి ధరలు

ఈ ఏడు మిర్చి ధరలు అమాంతం గా పడి పోయి నిండా మునిగామ ని రైతులు అంటున్నారు.గత ఏ డాది తో పోల్చితే సగానికి సగం ధరలు తగ్గాయంటున్నారు.పోయి న ఏడాది క్వింటాల్ పత్తి 20నుం చి 25వేల వరకు ధర లభించిందని పలువురు రైతులు తెలుపుతు న్నారు.ప్రస్తుత ధర క్వింటాల్ కు 12నుంచి 14వేలు పలుకుతుందని చెప్పారు.గత నెల రోజుల్లో 2 వేల ధర తగ్గిందని తెలిపారు.మి ర్చి సాగుకు ఎకరానికి లక్షన్నర వరకు పెట్టుబడి పెట్టామని చెప్పా రు.ఎకరాని 15క్వింటాల దిగుబడే వచ్చిందని తెలిపారు.విత్తనాల నుంచి కాయ దూపు వరకు అన్ని ఖర్చులు లెక్కిస్తే చివరకు రెక్కల కష్టం కూడా దక్క లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మార్కెట్‌లో మిర్చి వ్యాపారులు సిండికేట్ గా మారి రైతులను దోచుకుంటున్నా రనే ఆరోపణలు వినిపిస్తున్నాయి

ఎండిన వరి పంటలు

ఈ వేసంగిలో వరి పంట లు సాగు చేసి రైతులు పడ్డ కష్టా లు అన్ని ఇన్ని కావు. ఎస్సారెస్పీ నీటిని నమ్ముకొని వరి పంటలు సాగు చేసిన రైతులు నిండా మునిగారు. సాగు నీరందక వరి పంట లు నిలువునా ఎండిపోయాయి. శ్రీరాంసాగర్ రెండవదశ జలాలు కాల్వ చివరి భూములకు అందని పరిస్థితి దాపురించింది. ఇరిగేషన్ అధికారులు18వందల క్యూసె క్కుల నీటిని విడుదల చేయవల్సి వుండగా వెయ్యి 12వందల క్యూ సెక్కుల నీటిని విడుదల చేసి చే తులు దులుపుకొన్నారు. దీంతో భూగర్భజలాలు అడుగంటి పో యాయి.బోర్లు ఎండిపోయాయి. నీటి ఎద్దడి తీవ్రమై నేలమర్రి. వెంకట్రాపురం గ్రామాల్లో పొట్టదశలో వున్న పొలాలు నీరు లేక నెర్రెలు బారాయి. ఎండి పొలాలను గేదెల ను మేకలను మేపుకున్నారు.మం డలంలోని నాన్ ఆయకట్టు గ్రామా ల్లో ఎస్సారెస్పీ బోరు బావులు చె రువుల కింద సుమారు 4వేల ఎక రాల్లో వరి పంటలు సాగు చేశారు. సాగు చేసిన పొలాలు 80శాతం వరకు ఎండిపోయాయి. ప్రతి ఎక రానికి 30వేల వరకు వ్యవసాయ పెట్టుబడులు పెట్టి నష్టపోయారు. బ్యాంకు రుణాలు ప్రయివేటు అ ప్పులు చేసి బోర్లు వేసి పంటలు సాగు చేశారు.చేసిన రుణాలు తీర్చేదెట్లాని దిగులు చెందుతున్నారు.

దిగుబడిరాని కంది

వాతావరణ పరిస్థితులు అనుకూలించక పోవటంతో కంది పంటల దిగుబడి పూర్తిస్థాయిలో తగ్గిపోయిందని రైతులు తెలుపుతున్నారు. పంటలపై కంకి నల్లి ఆశించటంతో ఎకరానికి క్వింటన్నర లేక రెండు క్వింటాలే కందులే పండాయని విజయ రాఘవాపురం గ్రామ రైతులు చెప్పారు. పంట దిగుబడి తగ్గినా గిట్టుబాటు ధరలు వుండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.క్వింటాల్ కు ఏడు వేల ధర కూడా రావటం లేదని చె ప్పారు.గత ఏడాది క్వింటాల్ 11 వేల ధర వుందని తెలిపారు.ఎక రం కంది సాగు చేయాలంటే విత్త నాల మొదలు దుక్కి కలుపు మం దు క్రిమి సంహార మందుల పిచికారి కోత యంత్రం మొత్తం 15 వేల వరకు ఖర్చులు అవుతున్నాయని తెలిపారు. ఎకరంలో పండిన రెండు క్వింటాల కందులు అమ్మితే వచ్చేది 14 వేలేనని రైతులు తెలుపుతున్నారు. పంటలు పండక ధరలురాక తాము అనేక తంటాలు పడుతున్నామని పలువురు రైతులు ఆవేదన చెందుతున్నారు .ప్రభుత్వం కూడా కంది పంట కు కనీస మద్దతు ధరలు ఇవ్వటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.

అందని రైతు భరోసా

పెట్టుబడి సహాయం కింద ప్రభు త్వం అందిస్తామన్న రైతు భరోసా పథకం పూర్తి స్థాయిలో అమలు కాలేదు.ప్రస్తుతం మూడు ఎకరాల లోపు భూములున్న రైతులకే రై తు భరోసా అందించింది.అందు లో కూడా చాలా మంది రైతులకు అంద లేదని చెప్పుకుంటున్నారు. ప్రభుత్వం సకాలంలో పెట్టుబడి సహాయం అందించక పోవటంతో అప్పులు చేసి పెట్టుబడులు పెడుతున్నారు. రైతు భరోసా డబ్బు కోసం రైతులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు.

అందని రూ.500 బోనస్

కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం విక్రయించిన అనేక మంది రైతులకు ఇంకా ఐదు వందల బోనస్ అందలేదు. గత మూడు నెలలుగా బోనస్ అందక పోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అసలు బోనస్ డబ్బు అందుతుందా లేదా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. బోనస్ అందుతుందనే ఆశతో రైతులు ధాన్యం ఆరబెట్టేందుకు అనేక కష్టాలు పడ్డారు. అదనపు ఖర్చులు కూడా అయ్యాయి. నెలల తరబడి బోనస్ డబ్బులు అందక పోవటంతో రైతులు నిరాశ చెందుతున్నారు.

మిర్చికి కనీస ధరలు లేదు: వీరబోయిన వెంకన్న రైతు



ఈ ఏడు మూడు ఎకరాల్లో మిర్చి వేశాను. తెగుళ్ళ భారిన పడి దిగుబడులు రాలేదు. మిర్చి పంటకు ధరలు అంతంత మాత్రమే. ఈ ఏడాది క్వింటాల్‌కు 14వేలు కూడా ధర పలకటం లేదు. ఖర్చులు పెరిగి పోయాయి. అప్పులు తీరెట్టులేదు. ప్రభుత్వమే ఆదుకోవాలి.

వరి పంటల ఎండిపోయాయి: దొంగరి సత్యం. రైతు వెంకట్రాంపురం



ఈ యాసంగిలో సాగు చేసిన వరి పంటలు ఎండిపోయాయి. ఎస్సా రెస్పీ నీరు వస్తుందనే ఆశతో బోర్ల కింద వరి సాగు చేశాను. కాల్వకు నీరు రాకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. పొలాలు మొత్తం పొట్ట దశలో ఐదెకరాల పొలం ఎండి పోయింది. ఎకరానికి రూ.30వేల పెట్టుబడులు పెట్టాను.

కంది పంట కలిసి రాలేదు: సుంకరి పిచ్చయ్య -రైతు విజయ రాఘవాపురం



కంది పంటల సాగు కలిసి రాలేదు ఎకరానికి రెండు క్వింటాల కందు లు కూడా పండలేదు. పెట్టుబడు లు ఎకరానికి 15వేలు అయ్యా యి.క్వింటా కందులకు ఏడు వేల ధర కూడా రావటం లేదు.కనీసం పెట్టుబడులు కూడా దక్కని పరి స్థితి దాపురించింది. ప్రభుత్వం మద్దతు ధరలు పెంచాలి.



జిల్లాను నెంబర్ వన్‌గా మారుస్తాం

- ఉగాది నుండి రాష్ట్రవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ
- పాలకీడు మండలంలో మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జానారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎంపీ రఘువీర్ రెడ్డి పర్యటన

నవతెలంగాణ-పాలకీడు

ఉగాది నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా హుజూర్నగర్ పట్టణం నుండి పంపిణీ ప్రారంభిస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పాలకవీడు మండలంం జానపహాడ్‌లోని దర్గాని దర్శించుకొని డేక్కన్ సిమెంట్ అతిథి గృహం నందు రాష్ట్ర ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ఉమ్మడి జిల్లా అభివృద్ధి పై చర్చించుకున్నారు. అనంతరం విషయాలను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రెస్ మీట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో వేలకోట్లు ఖర్చు పెట్టి దొడ్డు రకం బియ్యం ఇవ్వటం తో వాటిని తినకుండా కోళ్ల ఫారాలకి, బీర్ల కంపెనిలకి, రీసైక్లింగ్, కాకినాడ పోర్ట్ ద్వారా అక్రమంగా తరలించి దుర్వినియోగ పర్చారని అందుకే ప్రజల కొరకు ప్రతి ఒక్కరు సన్న బియ్యం తినేలా సోనియాగాంధీ గారి నాయకత్వంలో ప్రవేశ పెట్టిన ఆహార భద్రత చట్టం ని పటిష్ట పరుస్తూ తెలంగాణ లోని 3.2 కోట్ల మందికి(84 శాతం) కడుపు నింపేలా ఉగాది నాడు ప్రారంభించి ఏప్రిల్ నెల నుండి ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో అన్ని సాగునీటి ప్రాజెక్ట్ లకి ప్రాధాన్యత నిస్తూ అనుకున్న సమయానికి పూర్తి చేసి జిల్లాను సస్య శ్యామలం చేస్తాం అని తెలిపారు. ఎస్‌యల్‌బిసి, డిండి ప్రాజెక్ట్, నెల్లికల్లు, నాగార్జున సాగర్ ఎడుమ కాల్వకి మరమ్మతులు, ఎయమ్ఆర్‌కి మరమ్మతులు చేపిస్తామని ఇటీవలే గంధమల్ల కి క్యాబినెట్ ఆమోదం పొందామని త్వరలో పనులు ప్రారంబిస్తామని తెలిపారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో రూ.2 వేల కోట్లతో పలు రోడ్లు నిర్మించి ఉమ్మడి జిల్లాను అభివృద్ధిలో నెంబర్.1గా ఉంచుతామని వివరించారు. ఎస్ ఎల్ బి సి సొరంగంని గతంలో వై యస్ ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ప్రారంభించి 30 కి.మి లు పూర్తి చేశామని తదుపరి వచ్చిన ప్రభుత్వం పదేళ్ల కాళేశ్వరం పేరుతో కాలయాపన చేసి మిగిలిన ప్రాజెక్ట్ లను వదిలేసారని మా ప్రభుత్వం రాగానే యస్ యల్ బి సి సొరంగం నిర్మాణం పూర్తి చేయుటకు అమెరికా వెళ్ళి ర్యాబిస్ కంపెనీతో చర్చించి పనులు ప్రారంభించామని, కానీ పనుల్లో సొరంగం కూలడం దురదృష్టం అని, బ్రహ్మణవెళ్ళంలకి రూ.200 కోట్లు పదేళ్ల ఇవ్వకుండా పెండింగ్ లో ఉంచారని మేము రాగానే పూర్తి చేసి ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ప్రారంభించమని తెలిపారు. సోమవారం యస్ యల్ బి సి పనులపై ముఖ్యమంత్రి గారితో సమావేశంలో ఎలా ముందుకు వెళ్లాలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.దేవాదుల ద్వారా సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గం లకి నీరు ఇస్తామని తెలిపారు. 1000 కోట్లతో రైల్వే బ్రిడ్జ్ లు, 140 కోట్లతో దామరచెర్ల వద్ద బ్రిడ్జి నిర్మించేందుకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి అనుమతి ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమం లో నల్గొండ ఎంపీ రఘు వీర్ రెడ్డి,ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు పద్మావతి రెడ్డి, బి లక్ష్మా రెడ్డి, జై వీర్ రెడ్డి,కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,మందుల సామెల్, వేముల వీరేశం, బాలు నాయక్,బీర్ల ఐలయ్య, అనిల్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్సీశంకర్ నాయక్, మదర్ డైరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి పాల్గొన్నారు

ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక

- టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట



పవిత్రమైన రంజాన్ మాసంలో ఇచ్చే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. 48వ వార్డు మస్జి కౌన్సిలర్ వెలుగు వెంకన్న సంతోషి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక 48వ వార్డులోని కూరగాయల మార్కెట్ రోడ్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన మాట్లాడారు. రంజాన్ మాసంలో నెల అంతా ఎంతో నిష్ఠతో కఠినమైన ఉపవాసంతో ప్రార్థనలు చేస్తారని తెలిపారు. కౌన్సిలర్ వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో గత పది సంవత్సరాల నుండి కూరగాయల మార్కెట్ నందు ప్రతి సంవత్సరం రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు ఇస్తున్నారని అభినందనలు తెలిపారు. అల్లా ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, ఉంద్రుగొండ గిరిదుర్గం డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్.ఊర రామమూర్తి యాదవ్, పి.సి.సి.అధికార ప్రతినిధి ధారావత్ వెంకన్న నాయక్ , ఏజిపి షఫీ ఉల్లా, మాజీ కౌన్సిలర్ లు తండు శ్రీనివాస్ గౌడ్, జ్యోతి కరుణాకర్,వల్దాస్ దేవేందర్, నేరెళ్ల మధు గౌడ్,పిల్లల రమేష్ నాయుడు, ఫారూఖ్, సాజిద్ ఖాన్, యాట వెంకన్న, దండ అరవింద్ రెడ్డి, గాయం కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మునగాల



మండలంలోని ముకుందాపురం లో ఆదివారం సీసీ రోడ్డు పనుల కు కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షు లు కొప్పుల జైపాల్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్యులు మరియు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఎన్ఆర్ఈజీఎస్ నుండి మంజూరైన 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్య క్షుడు తక్కెళ్ళ పాటి సాయి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నర్రా శ్రీపాల్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు రెనబోతు సుమన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బోళ్ల వెంకటరెడ్డి, బోళ్ల ఆదిరెడ్డి, సీనియర్ నాయకులు, నర్రా సుధాకర్ రెడ్డి, నర్రా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సూర్యాపేట మండల పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుబడి చేసి పట్టుకున్న సంఘటన సూర్యాపేట మండల పరిధిలో చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై బాలు నాయక్ తేలిపిన వివరాల ప్రకారం... ఆదివారం తెల్లవారుజామున ఎటువంటి అనుమతి లేకుండా రాయనిగూడెం ,కాసర బాధ గ్రామ శివారులోని మూసి వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను రూరల్ ఎస్ బాలు నాయక్ , సిబ్బందితో పట్టుబడి చేసి కేసు నమోదు చేయనైనది. వారి వివరాలు.. రాయనీగూడెం గ్రామానికి చెందిన నల్లమేకల నాగరాజు (30) తండ్రి రామయ్య, కాసరబాధ గ్రామానికి చెందిన చింత కిరణ్ (32)తండ్రి లక్ష్మయ్య, డాకూరి బాబు తండ్రి బిక్షం వారిపై కేసు నమోదు చేయడం జరిగినదని అన్నారు.అక్రమ ఇసుక రవాణా అరికట్టుటకు గాను టేకుమట్ల, రాయినిగూడెం, కే.టీ అన్నారం, కాసరబాధ వాగులోనికి వెళ్ళు దారులను గుంటలు కొట్టనైనది. ఎవరైన అక్రమ ఇసుక రవాణా చేసిన వారిపై చట్టరీత్యా తగిన చర్య తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని రూరల్ ఎస్సై బాలునాయక్ తెలిపారు.

వినియోగదారుల మన్ననలు పొందాలి



నవ తెలంగాణ-సూర్యాపేట

నాణ్యమైన వస్తువులను విక్రయిస్తూ నమ్మకమైన సేవలతో

- మార్కెట్ చైర్మెన్ కొప్పుల వేణా రెడ్డి

వినియోగదారుల మన్ననలు పొందాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. శనివారం రాత్రి స్థానిక 9వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సంధ్య మ్యాచింగ్ అండ్ శారీ సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, దుకాణ నిర్వాహకురాలు సంధ్య, కాంగ్రెస్ నాయకులు అబ్బాస్, రెబల్ శ్రీనివాస్, పిడమర్తి ప్రసాద్, పిడమర్తి శంకర్, సైదులు, రవీందర్, విజయ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కోపతాపాలను విడనాడాలి

నవ తెలంగాణ-సూర్యాపేట



ఈ రంజాన్ పవిత్ర మాసంలో ప్రతి ఒక్కరూ రాగద్వేషాలను కోపతాపాలను విడినాడి, ప్రతి ఒక్కరూ ప్రేమాభిమానాలతో కలిసి మెలసి ఉండాలని మత పెద్ద ముఫ్తి అబ్దుల్ కాఫీ అస్రార్ సాబ్ అన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆదివారం స్థానిక ఖమ్మం రోడ్‌లో ఉన్న మదర్సా దారుల్ ఉలూమ్ విద్యార్థులతో మస్జీద్ ఏ మగ్ఫిరాలో నిర్వహించిన ఈద్ ముబారక్ సెలబ్రేషన్‌లో ఆయన మాట్లాడారు. ముస్లిం మహిళలు, యువతులు, విద్యార్థినులకు మెహందీ వేయు కార్యక్రమాన్ని సూర్యాపేట ఖమ్మం రోడ్ లో కల దారుల్ ఉలూమ్ మహిళా మదర్సాలో ప్రారంభించామని ఈ సదవకాశాన్ని సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల మహిళలు యువతులు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు
- జిల్లా వ్యాప్తంగా భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాలు



నవ తెలంగాణ-సూర్యాపేట

విప్లవ యోధుడు భగత్ సింగ్ స్ఫూర్తితో బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. ఆదివారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి 23 సంవత్సరాల చిరు వయసులోనే దేశ స్వాతంత్రం కోసం తన మిత్రులైన రాజ్ గురు, సుఖదేవ్‌లతో కలిసి ఉరికంబాన్ని ఎక్కిన మహా యోధుడు భగత్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జె.నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, మేకన బోయిన శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడటౌన్: భగత్ సింగ్ ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కోదాడ పట్టణం ఖమ్మం ఎక్స్ రోడ్ భగత్ సింగ్ సెంటర్లో సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి జోహార్లు అర్పించి మాట్లాడారు. 1931 మార్చి 23 రాత్రి 7:30 గంటలకి భగత్ సింగ్ తో పాటు సుఖదేవ్ రాజు గురువులను హుస్సేన్ సవాల్ చేల్లో బ్రిటీష్ పాలకులు ఉరి తీశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కోదాడ పట్టణ కార్యదర్శి మిట్ట గనుపుల ముత్యాలు, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, కర్ణకోటి నవీన్, నక్క గోపి, గొర్రె ముచ్చు మరి అన్న, మార్కెట్ యూనియన్ అధ్యక్షులు ఏడుకొండలు, ట్రైలరింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ జానీ, సామిల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇటికాల శేషయ్య, గంటేల శ్రీను భూమా శ్రీను, వెంకటరత్నం పాల్గొన్నారు.

నడిగూడెంలో.. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని సీపీఐ(ఎం) మండల కమిటీ నిర్వహించింది. ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ బీరవెల్లి సుధాకర్ రెడ్డి, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బీరవెల్లి సీతారాం రెడ్డి, బొడ్డు లక్ష్మీకాంతం, సాయిలు, లింగయ్య పాల్గొన్నారు.

ఎమ్మెస్ కళాశాలలో.. ఆదివారం ఎమ్మెస్ కళాశాలలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా చైతన్య వేదిక బాధ్యులు రాయపూడి వెంకటేశ్వరరావు పందిరి నాగిరెడ్డి మాట్లాడారు. ఈ సమావేశంలో హరి కిషన్ రావు బడుగుల సైదులు మస్తాన్ రాపర్తి రామ నరసయ్య రాఘవరెడ్డి రాధాకృష్ణ ఉదయగిరి వేణు అప్పిరెడ్డి బాబు జాఫర్ లక్ష్మీనారాయణ హనుమంతరావు కాజా రవి పాల్గొన్నారు.

సూర్యాపేట: భగత్ సింగ్, సుఖు దేవ్, రాజ్ గురు అమరత్వపు స్ఫూర్తితో సమాజంలో అసాంఘిక కార్యకలాపాలపై మరియు దోపిడి అన్యాయాలపై విద్యార్థులు యువత ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మినీ ట్యాంక్ బండ్‌పై డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ యాప్‌లను నిషేధించాలని నినదిస్తూ నిర్వహించిన 2కె రన్‌లో ఆయన మాట్లాడారు. వీటిని ప్రోత్సహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్,టి.పి.టి.ఎఫ్ జిల్లా కార్యదర్శి జిల్లపల్లి నరసింహారావు, మురళి, నాని, గణేష్, శ్రీనివాస్, నాగరాజు, హరీష్, శ్రవణ్, గోపి, జశ్వంత్ పాల్గొన్నారు.

సూర్యాపేట కలెక్టరేట్: భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవుల స్ఫూర్తితో పోరాడాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్లో భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవుల వర్ధంతిని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, పీఓడబ్ల్యూ, పిడిఎస్యు, పివైఎల్ ఆధ్వర్యంలో చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మయ్య,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, పివైఎల్ జిల్లా నాయకులు పరశురం, పిడిఎస్యు జిల్లా నాయకులు విజయ్, పార్టీ డివిజన్ నాయకులు ఎస్కే. సయ్యద్, చిత్తలూరు లింగయ్య, పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, వీరబాబు, నవీన్ రెడ్డి, సత్తి రెడ్డి, సుధాకర్, రమేష్, పద్మ, కల్పన, లక్ష్మి , గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెనపహాడ్: భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధతిని మండల కేంద్రంలో సీపీఐ(ఎం), సీఐటీయూ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులు గుంజ వెంకటేశ్వర్లు, రణపంగ కృష్ణ భగత్ సింగ్ చిత్రపటానికి నివాళు లు అర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు ఇరుగు రమేష్. డివైఎఫ్ఐ మండల నాయకులు రణపంగ అశోక్ .రామ సైదులు సందీప్. వెంకన్న. సైదులు. తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్): భగత్ సింగ్ రాజ్‌గురు సుఖ్‌దేవుల వర్ధంతిని ఏపూర్ డీవైఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సానబోయిన ఉపేందర్, డివైఎఫ్ఐ మాజీ నాయకులు అవిరె అప్పయ్య నూకలగిరి ప్రసాద్ రెడ్డి ,ఎరుకల నాగరాజు నవీల రవి, అవిరె కరుణాకర్ జానీమియా, మల్లయ్య, వీరమల్లు, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ టౌన్: భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల వర్ధంతిని సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికంగా ప్రధాన రహదారిపై 2కే రన్ నిర్వహించారు. అనంతరం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి మాట్లాడారు. మాదేహం ముక్కలైన భరిస్తాం కానీ ఈదేశాన్ని ముక్కలు కానివ్వం అంటూ నినందించిన గొప్ప స్వాతంత్ర పోరాట యోధులు కామ్రేడ్ భగత్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం,పట్టణ కమిటీ సభ్యులు శీలం శ్రీను, రేపాకుల మురళి, పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, జక్కుల వెంకటేశ్వర్లు, రేపాకుల వీరస్వామి, ఎలక సోమయ్య గౌడ్, పాశం వీరబాబు, శీలం వెంకన్న, పంగా వెంకటి, గణపవరపు శ్రీను, మీసాల వీరబాబు, చింతకాయల పర్వతాలు, ఇంటి తిరపయ్య, తాటికొండ కిషోర్,ముసిని షంబయ్య,వెంకటేష్ నాయక్, వట్టికూటి విజయ్,వి. శ్రీను,ఇందిరాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మునగాల: మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళుల ర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయల క్ష్మీ, బచ్చల కూర స్వరాజ్యం, మం డల కమిటీ సభ్యులు చందా చం ద్రయ్య,దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి,నంది గామ సైదులు,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్,నాగరాజు, అనంత్ కోటీ పాల్గొన్నారు.

మఠంపల్లి: భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం అయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్, మండల కార్యదర్శి మాలోత్ బాలు నాయక్, మండల కమిటీ సభ్యులు రస్ మియా తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం అమరవరం గ్రామంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ మాట్లాడారు. భారతదేశ స్వాతంత్ర సమరయోధుల్లోనూ విప్లవ సోషలిస్టుల్లోనూ అగ్రశేణికి చెందిన వారిలో భగత్‌సింగ్ ఒకరన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ సైదా, వీరస్వామి, గోపి, అంజిరెడ్డి, నరసింహారావు, బాలయ్య, నరసింహారెడ్డి, నరేష్, వినోద్ పాల్గొన్నారు.

ఆత్మకూరు ఎస్: భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్‌ల వర్ధంతిని మండలంలోని తుమ్మల పెన్ పహాడ్ గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పివైఎల్ రాష్ట్ర కోశాధికారి డి. రవి పూలమాలవేశారు. జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కొనుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు అలుగుబెల్లి వెంకట రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు, పివైఎల్ నాయకులు డి శ్రీను, ప్రతాప్, మధుసూదన్ రెడ్డి, పిట్టల లింగయ్య, నాయిని మల్లయ్య, కనకయ్య, అలుగుబెల్లి సత్తిరెడ్డి, కొరివి ఎంకన్న, అంజయ్య, చంద్రయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

చిలుకూరు: భారతదేశ స్వతంత్రం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన మహానుభావుడు భగత్ సింగ్ అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి రాములు అన్నారు. ఆదివారం మండలంలోని బేతవోలు గ్రామంలో భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జే నరసింహారావు సిపిఎం బేతవోలు కార్యదర్శి పిల్లి వీర మల్లయ్య మండల కమిటీ సభ్యులు పెద్దపాటి కిరణ్ భాష్యం లింగ మల్లయ్య గట్టు లింగయ్య రామారావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
సోమవారం | మార్చి 24, 2025 | www.navatelangana.com

పరీక్షాకేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-రాజపేట



ఎస్ఎస్సీ పరీక్ష ల్లో భాగంగా శనివారం జరిగిన హిందీ పరీక్షకు రఘునాథపురం పరీక్షాకేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. పరీక్ష సెంటర్‌లోని అన్ని గదులను పరిశీలించి ప్రహరీ, గేటును పరిశీలించి నిర్వహణ పట్ల సంతృప్తి చెందారు. పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్ జి.కోటిరెడ్డి, డిపార్ట్మెంట్ ఆఫీసర్ జె. ప్రభాకర్‌లను అభినందించారు.పలు సూచనలు ఇచ్చారు.సీడబ్ల్యూఎస్ఎస్ ఇద్దరు విద్యార్థులు జాల గ్రామానికి చెందిన పాముకుంట ఉన్నత పాఠశాల విద్యార్థిని గంధమల్ల అనన్య, రాజపేట ఉన్నత పాఠశాల విద్యార్థి రాము హిందీ సబ్జెక్టును ఎంపిక చేసుకొని గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి చందా రమేష్ అడిషనల్ కలెక్టర్ కు తెలిపారు. మరో ఇద్దరు విద్యార్థినులు తెలుగు,హిందీ పరీక్షలకు హాజరుకాలేదన్నారు.అందులో ఒకరు చనిపోగా మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు.

నూతన గ్రామ శాఖ ఎన్నిక

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి ఆదివారం, భారత కమ్యూనిస్టు పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన గ్రామ శాఖ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గడ్డమీద బాలయ్య గ్రామ శాఖ కార్యదర్శిగా గుండ్లపల్లి నరేష్, గ్రామ శాఖ సహాయ కార్యదర్శిగా చుక్కల రాజు, సహాయ కార్యదర్శిగా తోటకూర ఐలయ్య, కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి బాల నరసయ్య, రమేష్, ఎల్లయ్య నూతన కమిటీగా ఎన్నుకోబడ్డారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యాదగిరిగుట్ట మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, మండల సహకారదర్శి పేర బోయిన మహేందర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గోరేటి రాములు, రైతు సంఘం మండల కార్యదర్శి పేరబోయిన బంగారి తదితరులు పాల్గొన్నారు.



బీటీరోడ్డు ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలి

నవతెలంగాణ-మోటకొండూరు

మండల పరిధిలోని మాటూరు గ్రామం నుండి వర్గూరు గ్రామం వరకు గుంతల మయంగా మారినా, కంకరతో తేలిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి బీటీ రోడ్డు వేయాలని సీపీఐ(ఎం) మాటూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు అంజనేయులు మాట్లాడారు. రోజువారిగా గ్రామస్తులు ప్రజలు రైతులు అనేకమంది వ్యాపార నిమిత్తం అటు మండలకేంద్రానికి అవసర నిమిత్తం వివిధ గ్రామాలకు రోడ్డు వెంట పోతుంటారన్నారు. గుంతలమయంగా మారి కంకరతేలడంతో అనేక ప్రమాదాలు జరిగి మృతి చెందారన్నారు.కాళ్లు, చేతులు విరిగి వికలాంగులుగా మారారని తెలిపారు.బీటీ రోడ్డు ఏర్పాటు చేసి ప్రమాదాలు అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి బైరపాక సర్వయ్య, సహాయకార్యదర్శి బైరపాకఇస్తారి,మాటూరి బాలరాజు, బొలికొండ మాతయ్య, జనగాం యాదయ్య, దడిగె రాములు, బైరపాక కార్తీక్, వాకిటి శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పలయ్య,బొలికొండ సత్తయ్య, ఏర్పుల నరసింహయ్య, ఎరుకలి భద్రమ్మ, చంద పల్లి జంగాలు,బైరపాక ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



స్పార్క్ కుంగ్‌ఫూతో ఆత్మరక్షణ

నవతెలంగాణ-భువనగిరి

స్పార్క్ కుంగ్‌ఫూ నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణ,ఆరోగ్యం, క్రమశిక్షణ అలవడుతుందని చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎగ్జామినర్ మాస్టర్ సయ్యద్ యాకూబ్ తెలిపారు. ఆదివారం కుంగ్ ఫు నేర్చుకుంటున్న విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా సీనియర్ మాస్టర్ ఎగ్జామినర్ ఆర్ కోటేశ్వర్ ఆధ్వర్యంలో యాకోబు బెల్టులను ప్రదానం చేసి మాట్లాడారు.పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు చదువుతో పాటు కుంగ్‌ఫూ నేర్పించాలన్నారు.సిహెచ్ సింధు, నాగేశ్వరి, సిహెచ్ పురుషోత్తం, సిద్ధార్థ, ఈ దేవేందర్, నవీన్, కె.నర్సింగ్‌రావు, చందు, బ్లాక్ బెల్ట్ ఫిఫ్త్ డౌన్ ఆర్.రాజు, జి.బాల్ లింగం, ఏ.నరేష్, బి.వెంకటేష్ పాల్గొని వారి వారి ప్రతిభకు అనుగుణంగా బెల్ట్ లు గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.రవి, టి.సతీష్, ఎండి మోహిన్, పేరెంట్స్ సిహెచ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యా రంగానికి తీవ్ర అన్యాయం

నవతెలంగాణ-రాజపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక నిధులు కేటాయించకపోవడం అన్యాయం అని, విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా శనివారం అసెంబ్లీ ముట్టడికి బీఆర్ఎస్ పిలుపునివ్వగా రాజాపేట బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, తదితర నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడ్జెట్‌లో విద్యా'ంగానికి 7.57శాతం నిధులను మాత్రమే కేటాయించడం సిగ్గుచేటని విమర్శించారు.విద్యా రంగ సమస్యలు పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో టీఆరెస్ ఆధ్వర్యంలో విద్యార్థుల పక్షాన పోరాడుతామని హెచ్చరించారు.

తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ -భువనగిరి

తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్వర్ణగిరి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి వచ్చిన సంఘ సభ్యులు అందరి సమక్షంలో ఎన్నికల అధికారి దేశపతి రాజశేఖర శర్మ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. శాశ్వత చైర్మన్‌గా వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, అధ్యక్షులుగా మోత్కూరి రామేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా వైద్య ప్రభాకర్ శర్మ, కోశాధికారిగా సముద్రాల విజయ సారథి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్యను అభివృద్ధిలో తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉదయమర్రి కృష్ణమూర్తి, మరుమామల వెంకటరమణ శర్మ, జోషి గోపాల్ శర్మ పాల్గొన్నారు.



నూతన కమిటీకి అభినందనలు: రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని సభ్యులు అభినందించి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో మునిపల్లె శ్రీనివాస్, భాస్కరమూర్తి, రఘునందన్ , నాగరాజు, శశిధర్, అనిల్ కుమార్, కల్పవల్లి, వక్కలంక శ్రీనివాస్, జయతులసి, రాఘవరావు, వాణిశ్రీ,, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

11 ఏండ్లుగా కొనసాగుతున్న పల్లెపల్లెకు వైద్యం

- ఆర్‌కే హాస్పిటల్‌కు ప్రజల నుంచి అభినందనల వెలువ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీఆర్ కె హాస్పిటల్ కదా 11 ఏండ్లుగా పల్లెపల్లెకు వైద్యం పేరుతో చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారు.ఆదివారం వలిగొండ మండలంలోని కేర్చిపల్లి గ్రామంలో 118 వ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామ ప్రజలకు ఆరోగ్యం విషయంలో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఆహారం పట్ల తీసుకోవాల్సిన జాగ్రతలు వివరించారు. సుమారు 200 మంది గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు.11 ఏండ్లుగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం పట్ల శ్రీ ఆర్కే హాస్పిటల్ యాజమాన్యాన్ని, ప్రజలు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఫైళ్ళ మల్లారెడ్డి, కే.జంగారెడ్డి, శ్రీ ఆర్కే హాస్పిటల్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



వార్డుల్లోని సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

మున్సిపల్ కేంద్రంలోని 9,10 వార్డుల్లోని సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దండ అరుణ్‌కుమార్ తెలిపారు. సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆ వార్డుల్లో ఆ పార్టీ నాయకులు సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నకొండూరు రోడ్డు డబుల్ రోడ్డు విస్తరణ మధ్యంతరంగా ఆగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్‌చేశారు. 10వ వార్డులో డ్రయినేజీ లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.వెంటనే డ్రయినేజీ నిర్మించాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా డ్రయినేజీ నిర్మించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, 9వ వార్డు కార్యదర్శి గుణమోని అయిలయ్య, 10వ వార్డు కార్యదర్శి కందగట్ల ఆనంద్, నాయకులు నెల్లికంటి నర్సింహా, చీకూరి ఈదయ్య, శ్రీను, రహీమ్, గుణమోని రాములు, కృష్ణ, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



ప్రజాసమస్యలను పరిష్కరించి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- ప్రజల గొంతుక అయ్యేందుకే సీపీఐ(ఎం) ప్రజా చైతన్య పాదయాత్ర
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ
- రామన్నపేట నియోజకవర్గాన్ని పునరుద్దరించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్
- రామన్నపేట ప్రజా సమస్యలపై ప్రారంభమైన పాదయాత్ర

నవతెలంగాణ-భువనగిరి



ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ డిమాండ్ చేశారు. ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేట మండల సమగ్రాభివృద్ధి-ప్రజా సమస్యల పరిష్కారంకై మండల వ్యాప్తంగా ఆరు రోజుల పాటు చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర ప్రారంభ సభ కొమ్మాయిగూడెంలో నిర్వహించారు. ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా హాజరైన జాన్ వేస్లీ మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాలు లేక ప్రజా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఎన్నికలు జరపకపోవడంతో గ్రామాలకు నిధులు రాక అభివృద్ధి కుంటు పడిందాన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ఒకే ఆర్థిక విధానాలను అనుసరిస్తున్నాయన్నారు. ఇటీవల పెట్టిన కేంద్ర,రాష్ట్ర బడ్జెట్ లో ప్రభుత్వ పథకాలకు నిధులు కేటాయించకుండా ఎలా అమలు చేస్తారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలిచ్చిందన్నారు. వాటినిఅమలు చేయడంలో నిర్లక్ష్యంగా ఉందన్నారు. ఆరు గ్యారంటీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. రామన్నపేట ప్రాంతంలో రైతులను నమ్మించి వందలాది ఎకరాలను కొనుగోలు చేసి ప్రజల ప్రాణాలు తీసే కాలుష్య పరిశ్రమ ఏర్పాటు చేస్తామంటే సీపీఐ(ఎం) ఊరుకోదని అన్నారు. రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలకు పెంచి మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ మండలంలో అనేక గ్రామాలకు రోడ్ల సౌకర్యం, బస్సు సౌకర్యం లేకపోవడం విచారకరం అన్నారు. దశబ్దాలు గడుస్తున్నా ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాలువలను పూర్తి చేసి నీరు అందివ్వక పోవడం ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనం అన్నారు. కాంట్రాక్టర్లకు వర ప్రదాయనిగా మారింది తప్ప పూర్తి కావడం లేదన్నారు గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాకుంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరించేదాకా పోరాటం ఆగదు
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించే దాకా సీపీఐ(ఎం) పోరాటం ఆగదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ అన్నారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలని అధ్యయనం చేసి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడడమే ప్రజా చైతన్య పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు.రామన్నపేట గతంలో నియోజకవర్గ కేంద్రంగా, తాలూకాగా విలసిల్లి ఇప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంగా ఉందన్నారు.ప్రస్తుతం జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో రామన్నపేటను మళ్ళీ నియోజకవర్గంగా పునరుద్దరించాలని కోరారు.తరలిపోతున్న ప్రభుత్వ కార్యాలయాలను కాపాడాలని అన్నారు. ప్రజా సమస్యలపై నిర్వహించే పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు.అంబుజా సిమెంట్ ప్రతిపాధిత స్థలం గేటు ముందు రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ, పాదయాత్ర బృందంతో కలసి నిరసన తెలిపారు. రామన్నపేట మండల కేంద్రంలో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, బట్టుపల్లి అనురాధ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, బూర్గు కృష్ణా రెడ్డి, పాదయాత్ర బృందం సభ్యులు జిల్లా జల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, బోయిని ఆనంద్, కందుల హనుమంతు, గన్నేబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, గొరిగే సోములు, బోడిగే రజిత, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ శానగొండ రాము, జిల్లా కమిటీ వనం ఉపేందర్, బల్గురు అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ళ నర్సింహా చారి, కల్లూరి నగేష్, మాజీ వైస్ యం పిపి నాగటి ఉపేందర్, శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, పులి బిక్షం, మునికుంట్ల లెనిన్ పాల్గొన్నారు.

ఎండిపోయిన పొలాలను పరిశీలన.

రామన్నపేట మండలంలో జనం పేట గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను పాదయాత్ర బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా పాదయాత్ర బృందం మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటి పంట పొలాలు ఎండిపోతున్నాయన్నారు ప్రభుత్వము సరైన చర్యలు చేపట్టకపోవడంతో రైతులు పెద్ద ఎత్తున పంటలు వేశారన్నారు. రైతుల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టపరిహారం ఎకరాకు రూ. 30 వేలు అందించాలన్నారు. ప్రభుత్వం అలసత్వం వల్ల రైతులు ఇబ్బందులు పడే పరిస్థితులు ఉన్నాయన్నారు వారి కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉందన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాసమస్యలపై అవగాహన కలిగిన వారినే గెలిపించండి

- ప్రలోభాలకు గురిచేసే వారికి బుద్ధి చెప్పండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-మోత్కూర్

ప్రజల మధ్య ఉంటూ, నిరంతరం ప్రజా సమస్యలపై అవగాహన కలిగిన వారినే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా చైతన్యకళ యాత్ర మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామానికి చేరుకున్న సందర్భంగా గ్రామ కూడలిలో కురిమేటి యాదయ్య అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభకు జిల్లా కార్యదర్శి జహంగీర్ హాజరై మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలు డబ్బుల మాయమై ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ, స్వార్థ ప్రయోజనాలకోసం ఎన్నికలప్పుడు అలవికాని హామీలు ఇచ్చి, గెలిచిన తరువాత హామీలు అమలు చేయడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై తమ పార్టీ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటువేయాలని కోరారు.ప్రలోభాలకు గురిచేవారికి బుద్ధి చెప్పి, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజాసమస్యల కోసం పనిచేసే వారిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులుబొల్లు యాదగిరి, మద్దెపురం రాజు, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వనం శాంతి కుమార్, , డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు అవ్వారు గోవర్దన్, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,రజక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, మెతుకు సాయిలు, కురిమే టి సోమయ్య, బండి రవి, కురిమేటి సాంబయ్య, రాచకొండ నర్సయ్య వితదితరులు పాల్గొన్నారు.





27న మహాధర్నాను జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఈనెల 27న పెద్దరావులపల్లి నుండి భూదాన్ పోచంపల్లి పట్టణం వరకు ధ్వంసమైన రోడ్డును బాగు చేయాలని, డబల్ రోడ్డు వేయాలని, మండలంలోని వివిధ గ్రామాల్లో, పట్టణంలోని వివిధ వార్డులలో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాదయాత్ర నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ పిలుపునిచ్చారు.ఆదివారం భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో మండల, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి నుండి భువనగిరి జిల్లా కేంద్రానికి పోవడానికి ముఖ్యమైన రోడ్డు రేవనపల్లి, గోస్కొండ, పెద్దరావులపల్లి మీదుగా భువనగిరికి పోయే రోడ్డు మొత్తం గుంతలు పడి కంకర తేలి ప్రయాణికులు ఇబ్బందులు పడుతూ ప్రమాదాల గురవుతున్నారన్నారు.ఈరోడ్డును బాగు చేయాలని కోరుతూ పెద్దరావులపల్లి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని, మండలంలో, పట్టణంలో ప్రజలు అనేక రకాలైన సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రధానంగా ఇండ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్స్, లింకు రోడ్లు లాంటి అనేక రకాలైన సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్,మాజీ జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, మండల పట్టణ కమిటీ సభ్యులు జంగయ్య, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, జంగారెడ్డి, భిక్షపతి, పుష్పలత, కమలమ్మ, అశోక్, రాజయ్య, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 50వ సర్వ సభ్యసమావేశం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పోచంపల్లి డై హౌస్‌లో ఆదివారం పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 50వ సర్వసభ సమావేశం.నిర్వహించారు.. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ యొక్క వాటాధనం మార్చి 31 2024 నాటికి 6.83 కోట్లు ఉండగా మార్చి 31 2025 నాటికి 8.51 కోట్లకు చేరిందని, అలాగే డిపాజిట్లు 203.35 కోట్లు ఉండగా, మార్చి 2025 నాటికి 230.84 కోట్లు కలవని, బ్యాంకు మంజూరు చేసిన అప్పులు మార్చి 2024 నాటికి 122.01 కోట్లు ఉండగా, మార్చి 2025 నాటికి 164.08 చేరిందని, ప్రస్తుతం 10 బ్రాంచ్ లతో కార్యకలాపాలు సాగిస్తున్నామని మరొక నాలుగు శాఖలు అతి త్వరలో తుర్కయంజాల్ ఇబ్రహీంపట్నం ఆమనగల్ కల్వకుర్తి లలో అతి త్వరలో ప్రారంభించబడతాయని తెలిపారు. మరొక 8 నూతన బ్రాంచ్ లు ఏర్పాటు చేయడానికి ఆర్బిఐ అనుమతించిందని తెలిపారు. ఆర్థిక సంవత్సరం చివరి నాటికి బ్యాంకు మొత్తం 22 బ్రాంచీలకు చేరనుందని తెలిపారు. బ్యాంక్ సీఈఓ సీత శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకులకు దీటుగా అధునాతన సేవలో అందిస్తున్నామని, ఖాతాదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సైబర్ మోసాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం, ఏలే హరి శంకర్, సురపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్ల స్వామి, బిట్టు భాస్కర్, మొత్తాల నరసింహ, సీతా హరినాథ్, సీత సత్యనారాయణ, సిద్ధగోని రంగయ్య గౌడ్, కుడికాల బాల నరసింహ, భోగ సిద్ధిరాములు, కొండ శంకరయ్య, భోగ విష్ణు, బండి యాదగిరి, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, మేనేజర్ రచ్చ శ్రీనివాస్, గత పాలకవర్గ సభ్యులు, వ్యవస్థాపకులు ఖాతాదారులు వాటాదారులు తదితరులు పాల్గొన్నారు.



సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై పోరాటమే భగత్‌సింగ్‌కు ఘననివాళి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భారతీయుల హృదయాలను ఉత్తేజపరిచిన విప్లవకారులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. ఆదివారం భూదాన్‌పోచంపల్లి మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లా 94వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక జాతిని మరొక జాతి దోచుకోవడానికి వీలులేదన్నారు.సాంఘిక, ఆర్థిక, సామాజిక సమానత్వం సాధించేవరకు ప్రజలందరూ ఐక్యంగా పోరాడాలనే నినాదంతో దేశ స్వాతంత్రం కోసం చిన్న వయసులో ఉరికంబమెక్కిన పోరాట యోధులు, భారత జాతికి స్ఫూర్తి దాతలు వారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ మాజీ జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, మండల పట్టణ కమిటీ సభ్యులు జంగయ్య వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మయ్య పోన్నమోని కృష్ణ, జంగారెడ్డి, భిక్షపతి, పుష్పలత, కమలమ్మ, అశోక్, రాజయ్య, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్ : సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై పోరాడటమే భగత్‌సింగ్‌కు మనమిచ్చే ఘననివాళి అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామంలో ఆ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో 94వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు లోడే మల్లేశం,దయ్యాల సత్యరాములు,కందగట్లసాయిరెడ్డి, వేములనాగరాజు, కల్యారి రామచంద్రు,వేముల ప్రవీణ్, గ్రామప్రజలు కందడి భూపాల్‌రెడ్డి, చిన్నంఅంజయ్య,గుణగంటి గౌరిష్,కల్యారి పాపయ్య, సిరికొండ యాదయ్య కందడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ:భగత్‌సింగ్ వర్ధంతి,జయంతులను భారత ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి,ఆయన వీరోచిత పోరాటాన్ని నేటి తరానికి చెప్పేందుకు పాఠ్యాంశాలలో చేర్చాలని డీవైఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి కవిడే సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు ధ్యానబోయిన యాదగిరి అన్నారు.ఆయా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక రేణుకా దేవి,అభయ ఆస్పత్రుల్లోని పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన ముత్యాలు,సందీప్,వేముల జ్యోతిబసు,మైసోళ్ల నరేందర్,క్రాంతి కుమార్,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : సీపీఐ(ఎం) పట్టణ కమిటీ మోత్కూర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి,జిల్లా నాయకులు బొమ్మగాని జయరాములు, రాచకొండ రాములమ్మ పట్టణ మండల నాయకులు పి. సత్యనారాయణ, మెతుకు అంజయ్య, లోడ యాదమ్మ, గుండు లక్ష్మి, వేముల భిక్షం, నిమ్మల యాదయ్య, బీసీ జిల్లా నాయకులు బుర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ : షాహిద్ భగత్‌సింగ్,రాజు గురు, సుఖదేవ్‌ల పోరాట స్ఫూర్తితో విద్యార్థి యువత ముందుకు సాగాలని అని గ్రామ యువత, గ్రామ పెద్దలు అన్నారు. యాదగిరిగుట్ట మండలం కాచారంలో భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్‌అంబేద్కర్ షాహిద్ భగత్‌సింగ్ విగ్రహాల పోరాట కమిటీ కన్వీనర్ సుంచు దేవయ్య, గ్రామ మాజీ సర్పంచ్ కొండం అరుణ అశోక్‌రెడ్డి, ఎంపీటీసీ ఎడ్ల సుగుణ రాంరెడ్డి, కమిటీ కో కన్వీనర్ బేజాడికుమార్, గ్రామపెద్దలు వంటేరు పెంటారెడ్డి, ఇప్ప రామకృష్ణయ్య, కమిటీ నాయకులు, సుంచు మల్లయ్య, బర్మా బాబు, కొండం ఉపేందర్ రెడ్డి, బాల సిద్ధులు, ఇప్ప శ్రీనివాస్, సుంచు బాలయ్య సుంచు రాజు, పల్లపు రాములు ఇప్ప సాయి, బగ్గు భాను పాల్గొన్నారు.



సంస్థాన్‌నారాయణపురంలో..

చౌటుప్పల్: స్వాతంత్ర్య సమరయోధులు విప్లవ వీరకిశోరం షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల ఆశయాలను కొనసాగించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అతి పిన్నవయస్సులోనే దేశ స్వాతంత్ర్యం కోసం ఉరితాళ్లను ఎగతాళి చేసిన మహనీయులన్నారు. చిన్న వయసు నుండే దేశ భక్తి పునికి పుచ్చుకొని పారాయి పాలనకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ తిరుగుబాటు ప్రారంభించారని కొనియాడారు. ప్రాణాలను త్యాగం చేసి సాధించిన స్వాతంత్ర్యంలో నేటికీ ఉచిత విద్య, వైద్యం అందరికి అందించకపోవడం పాలకుల పరిపాలనే కారణమన్నారు. సేవారంగమైన రాజకీయాలను కూడా వ్యాపారరంగంగా మార్చి ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కుతున్నారని తెలిపారు. డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ పోరాటాలకే పరిమితం కాకుండా రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉంటాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ విజయ్‌మోహన్, ఎస్ఐ యాదగిరిగౌడ్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ప్రజాసంఘాల నాయకులు గంగదేవి సైదులు, రాగీరు కిష్టయ్య, గోశిక కరుణాకర్, గుంటోజు శ్రీనివాస్‌చారి, దోనూరి నర్సిరెడ్డి, బండారు నర్సింహా, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.ఖయ్యూమ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు బోదాసు నరేశ్, గుడ్డేటి సుర్జీత్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు దాసరి ప్రకాశ్, తీగుళ్ల శ్రీనివాస్, నాయకులు గండని లక్ష్మీపతి, పల్లె శివకుమార్, రత్నం శ్రీకాంత్, నత్తి నరేశ్, సామిడి నాగరాజురెడ్డి, మానె కుమారస్వామి, బోయ పృథ్వీ, చింతకింది సుందర్, సాయి, మహేశ్, నాగేశ్, శ్రీకాంత్, సంతోశ్, రాకేశ్ పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో...

సంస్థాన్‌నారాయణపురం: సీపీఐ(ఎం),డీవైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి సభను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు దోనూరు నర్సిరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాస చారి,సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు. చింతకాయల నరసింహ,డివైఎఫ్ఐ నాయకులు దొంతగాని అమరేందర్, సురివి కిరణ్,గాజుల మహేష్,జోక్ మహేష్,దౌల జంగయ్య,మర్రి జంగారెడ్డి,దొంతగాని శంకరయ్య,బొడ్డుపల్లి లాలయ్య,మర్రి మల్లారెడ్డి,గంగాదేవి బిక్షపతి,దోనూరు లక్ష్మారెడ్డి,చెరుకుపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



వలిగొండలో...



ఖాతాదారుల సేవలో సంఘమిత్ర బ్యాంక్

నవతెలంగాణ-క్లాక్‌టవర్

నల్గొండ జిల్లా కేంద్రంలో ఖాతాదారులకు మెరుగైన సేవలందించడంలో సంఘమిత్ర కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ముందంజలో ఉన్నదని బ్యాంకు ఫౌండర్, చైర్మెన్ సంఘం రామకృష్ణ తెలిపారు ఆదివారం పట్టణ కేంద్రంలో ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సంఘమిత్ర కోఆపరేట్ అర్బన్ బ్యాంకు 53వ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు 1998 సంవత్సరంలో స్థాపించిన బడిన సంఘమిత్ర కోఆపరేట్ అర్బన్‌బ్యాంకు ఖాతాదారుల సేవ పరమావధిగా పనిచేసే అభివృద్ధి పథంలో ముందుకెళ్తామని తెలిపారు.2025 మార్చి నెల 6 తేదీ నాటికి 157.63 కోట్లకు పైబడిన వ్యాపారంలో అందరి మన్నలను పొందుతున్నామని పేర్కొన్నారు.ఖాతాదారుల సేవలు పరమావధిగా భావిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్లు సన్నిధానం చక్రపాణి మహమ్మద్ షరీఫ్ డైరెక్టర్లు చండీకేశ్వర్, కొంగరు భిక్షం, వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి,బండ శ్రీశైలం,చంద్రశేఖర్,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

రంజాన్ సరుకులు అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల కేంద్రంలోని జీఎస్ఆర్ ఫంక్షన్ హాలులో కాంగ్రెస్ నాయకులు ఎండి సర్వర్‌అలీ ఆధ్వర్యంలో ఆదివారం నార్కట్‌పల్లి మండలంలోని నిరుపేద ముస్లిం మైనారిటీ కుటుంబాలకు రంజాన్ పండుగ కానుకగా నిత్యవసర సరుకులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఎం డి మోయిజ్, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్,కాంగ్రెస్ నాయకులు సట్టు సత్తయ్య అమీన్‌పాషా,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు జెరిపోతుల భరత్, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యలపై గళం... సీపీఐ(ఎం) ప్రజా చైతన్య పాదయాత్ర

- 11మంది బృందం సభ్యులు,6 రోజులు. 24 గ్రాములు. 132 కి.మీ
- కొమ్మాయిగూడెంలో అట్టహాసంగా ప్రారంభం
- అడుగడుగునా ఆదరణ... ప్రజాసమస్యలపై పరిశీలన

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

పాలకుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ ప్రజా సమస్యలపై పై గళం. విప్లవాల ప్రజలను చైతన్య పరుస్తూ రామన్న పేట మండలంలో 11మంది సభ్యులు. భారత అమరుడు భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఆ మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామం నుండి సీపీఐ(ఎం) ప్రజా చైతన్య పాదయాత్ర ఆదివారం సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ చేతుల మీదుగా ప్రారంభమైంది. గ్రామంలో నిర్వహించిన ప్రారంభ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. 72 సంవత్సరాల స్వాతం త్ర్యపోరాటాల అనంతరం సైతం సమస్యల కుంపటిలో రామన్నపేట మండలం కొట్టుమిట్టాడుతుందని ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజా పోరాటాల దిశగా ఆరు రోజులపాటు సీపీఐ(ఎం) ప్రజాచైతన్య పాదయాత్ర కొనసాగుతుంది.. ఈ ప్రారంభ సభకు మండల రైతు సంఘం జిల్లా అధ్యక్షులుమేకల అశోక్ రెడ్డి. పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెల్లెల పెంటయ్య అధ్యక్షతన సభ కొనసాగింది. పల్లెపల్లెనా పాదయాత్ర సాగేనే కందుల హనుమంతు రచించిన పాటల సీడీని రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆవిష్కరించారు.

11మంది బృందం సభ్యులు...

జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొప్పుపల్లి వెంకటేశం,మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయినిఆనంద్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్, మండల కమిటీ సభ్యులు వేములు సైదులు, మండల కమిటీ సభ్యులు గొరిగె సోములు,మండల కమిటీ సభ్యులు బొలిగె రజిత, మండల కమిటీ సభ్యులు మేడి గణేష్, సింగిల్ విండో డైరెక్టర్ కొమ్ము అంజయ్య **డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం**

6రోజులు. 24 గ్రాములు. 132 కి. మీ..... పాదయాత్ర

సీపీఐ(ఎం) ప్రజా చైతన్య పాదయాత్ర. 6రోజులు. 24 గ్రాములు. 132 కి. మీ. పాదయాత్ర బృందం ఊరు వాడ వెంట, చేను పరిశీలించి 28వ తేదీన రామన్నపేట తాసిల్దార్ కార్యాలయం ఎదుట ముగియనుంది.

అడుగు అడుగున ఆదరణ... ప్రజా సమస్యలపై పరిశీలన

సమస్యల పరిష్కారం లక్ష్యంగా పాదయాత్రకు ఆదివారం అడుగడుగున ఆదరణ లభించింది. పాదయాత్ర బంధం గ్రామాల్లో ప్రజా సమస్యలపై పరిశీలిస్తూ ఎండిన పంట పొలాలు, తగ్గు ముఖం పట్టిన భూగర్భ జలాలు, రైతు కూలీల సమస్యలు పాలకుల నిర్లక్ష్యంతో ఏర్ కరువు పెడుతున్న సమస్యలను పరిశీలిస్తూ ముందుకు సాగింది.

ప్రజాచైతన్య పాదయాత్ర డిమాండ్స్ ఇవే...

ప్రస్తుతం చేపడుతున్న నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా





రామన్నపేటను నియోజకవర్గంగా తిరిగి పునరుద్ధరించాలి.అంబుజా సిమెంట్ పరిశ్రమను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం,ఆదాని యాజమాన్యం వెంటనే ప్రకటించాలి.రామన్నపేట ప్రభుత్వాస్పత్రిని 100 పడకల స్థాయికి పెంచాలి. పూర్తి స్థాయి వైద్యం, మౌలిక వసతులు కల్పించాలి.వెనుకబాటుకు గురైన రామన్నపేట మండలానికి అదనపు నిధులు కేటాయించి, గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించి,అభివృద్ధి చేయాలి. మండలవ్యాప్త పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించి కాపాడాలి.ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాల్వ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం 2013చట్ట ప్రకారం ఇవ్వాలి. ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాల్వ ద్వారా ఫీడర్ చానల్ ఏర్పాటు చేసి, జనంపల్లి, ఉత్తటూరు, జప్పల్లి,నా అర్హులైన పేదలందరికి ఇందిరమ్మఇండ్లు రాజకీయ జోక్యం లేకుండా గ్రామసభల్లో ఎంపిక చేసి ఇవ్వాలి.దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికి రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇండ్లు, ఇంటి స్థలాలు, ఆత్మీయ భరోసా ఇవ్వాలి.భోగారం, వెల్లంకి, సిరిపురం, కొమ్మాయిగూడెం గ్రామాల చెరువులు నింపాలి.అర్హులైన రైతులందరికి రైతు ఋణమాఫీ చేయాలి. రైతుభరోసాను పేదలందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు ఉపాధిహామీ లింకు లేకుండా ఇవ్వాలి.మహాత్మ పథకం ద్వారా ప్రతి గ్రామానికి నెలకు రూ.2500ఇవ్వాలి. రామన్నపేట పట్టణంలో చాకలి కుంట నుండి వరద కాల్వ నిర్మించాలి. పట్టణ ముఖ్య కూడళ్లలో వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయాలి.రామన్నపేట సుభాష్ సెంటర్ నుండి మల్లికార్జున రైస్ మిల్లు వరకు రోడ్డు విస్తరణ పూర్తిస్థాయిలో చేయాలి.ఉత్తటూరు నుండి జప్పల్ల మునిపంపుల, బోటిమీదిగూడెం మీదుగా లక్ష్మాపురం వరకు బి.టి. రోడ్డు ఏర్పాటు చేయాలి.సిరిపురం – తుమ్మలగూడెం, సిరిపురం – వెల్లెంకేదు, సిరిపురం–పెద్దకాపర్తి వరకు బి.టి. రోడ్డు ఏర్పాటు చేయాలి.మునిపంపుల పి.హెచ్.సి. ఆస్పత్రిలో 24 గంటలు వైద్య సేవ సౌకర్యం కల్పించాలి.పల్లివాడ నుండి బాచుప్పల వరకు బి.టి.రోడ్డు వేయాలి. మునిపంపుల వెళ్ళే గాద్దల బాట పునరుద్ధరించాలి.రామన్నపేట నుండి కొమ్మాయిగూడెం మీదుగా ఎన్నారం వరకు బి.టి.రోడ్డు నిర్మించాలి. హసిష్ఖాన్ కాల్వ బ్రిడ్జిని ప్రారంభించాలి. రామన్నపేట నుండి పల్లివాహక్ వరకు బీటీ రోడ్డును పునర్నిర్మించాలి. కొమ్మాయిగూడెం నుండి సిరిపురం లింకు రోడ్డు మరియు కొమ్మాయిగూడెం–వెల్లెంకేదు వరకు బి.టి. రోడ్డు ఏర్పాటు చేయాలి.దుబ్బాక–లక్ష్మాపురం లింకు రోడ్డు, దుబ్బాక జనంపల్లి లింకు రోడ్డు వరకు బీటీరోడ్డు ఏర్పాటు చేయాలి.ఇంద్రపాలనగరంను పర్యాటక కేంద్రంగా గుర్తించాలి. ఆసుపత్రిని 24 గంటలు సౌకర్యం అందించాలి.శోభనాద్రిపురం గ్రామంలో పెద్దవాగుపై కల్వర్టు నిర్మించాలి. వాటర్ ప్లాంటు, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి.శోభనాద్రిపురం నుండి తుమ్మలగూడెం, తుమ్మలగూడెం నుండి వెల్లంకి, వెల్లంకి నుండి గుండ్రాంపల్లి, వెల్లంకి నుండి గొల్లేపల్లి,సిరిపురం నుండి తుమ్మలగూడెం, బోగారం నుండి పెద్దకాపర్తి వరకు, నీర్నెముల నుండి భోగారం, నీర్నెముల నుండి కొత్తగూడెం వరకు బి.టి. రోడ్లు నిర్మించాలి. వెల్లంకి నుండి జైకేసారం బీటీ రోడ్డుపై నూతన రెండు వోల్ట కల్వర్టులు నిర్మించాలి.వెల్లంకిలో ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాల్లో మౌలిక వసతులు కల్పించి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి.కొమ్మాయిగూడెం – చిట్యాల వెళ్లే దారిలో రైల్వే పట్టాల వద్ద నూతనంగా అండర్‌ నిర్మించిన అక్రమంగా గురైన రహదారిని పునరుద్ధరించాలి.నీర్నెముల హసిష్ నహర్ కాల్వపై ఉన్న వంతెనను వెడల్పు చేసి తెలుపు వద్ద నూతన వంతెన నిర్మించాలి.ఎండిన పంటలకు ప్రభుత్వం ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి.ఎన్నారం, కుంకుడుపాముల, తుర్కపల్లి, సూరారం, బాచుప్పల గ్రామాలకు రెగ్యులర్ గా కృష్ణా వాటర్ అందించాలి, ఆర్టీసీబస్సు సౌకర్యం కల్పించి, బీటీరోడ్లను పునరుద్ధరించాలి.రామన్నపేట పట్టణంలో ఇండోర్ స్టేడియం నిర్మించాలి. క్రీడాకారులైన యువతీ యువకులకు ప్రోత్సాహం కల్పించాలి.రామన్నపేటలో మోడల్ గురుకుల పాఠశాల నిర్మించాలి, మండల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి.రామన్నపేట రైల్వేస్టేషన్లో నారాయణాద్రి, ఫలక్నామా, డెల్టా, డెమో రైళ్లను ఆపాలి.రామన్నపేటలో పాత నేతాజీ క్లబ్ స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలి. మండలంలో అద్దె భవనాల్లో కొనసాగుతున్నప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలి. పాత బస్టాండ్ సంత ఆవరణలో మరుగుదొడ్లు, టాయిలెట్స్ నిర్మించాలి.సీపీఐ(ఎం) ప్రజాచైతన్య పాదయాత్ర. కొమ్మాయిగూడెంలో జరిగిన ప్రారంభ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, పార్టీ జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుఎండి జహంగీర్, పైళ్ల ఆశయ్య, బట్టుపల్లి అనురాధ, మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, మామిడి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను ప్రకటించాలి

- శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెండింగ్ డీఏలను వెంటనే ప్రకటించాలని శాసనమండలి సభ్యులు అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎస్ సోమయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్లో ఉన్న డీఏ బకాయిలను వెంటనే ప్రకటించాలని పేర్కొన్నారు. పెండింగ్లో ఉన్న సప్లిమెంటరీ బిల్లులను మార్చి నెల చివరి నాటికి చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచుటకు ప్రాథమిక విద్యారంగాన్ని బలోపేతం చేయుటకై మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీలలో ఉన్న ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసుకుని మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దాలని కోరారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోపు విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ ఉపాధ్యాయ ఉద్యమ నేత వెంకటస్వామి, భారతదేశ స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి సభలను నిర్వహించి వారికి నివాళులర్పించారు. ఈ సమావేశంలో టీఎస్ యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు అరుణభారతి, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు నాగేశ్వరరావు ,వి ఆదం ,వి రమేష్, డి శ్రీనివాసాచారి, ఎస్ వెంకటేశ్వర్లు ,ఆర్ సీనయ్య ,ఆర్ శ్రీను, పి నాగేశ్వరరావు, పి కర్ణాకర్ రెడ్డి, ఏ సీనయ్య, బి .నాగేశ్వరరావు, పి మైసయ్య డి రమేష్, డి భిక్షం ,బాబు, వంశీ, యాదయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) పోరుబాట

- కిష్టాపురం గ్రామ శివారులో నెలకొల్పుతున్న ఫార్మా కంపెనీని రద్దు చేయా
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



నవతెలంగాణ-మునుగోడు

గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) గ్రామగ్రామాన పోరుబాటతో పోరాటాలకు సిద్ధమవుతున్నదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) పోరుబాట కార్య క్రమంలో భాగంగా మండల కేంద్రంలోని పలు వార్డులలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతకాలంగా గ్రామాలలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో గ్రామాలలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.పది రోజుల నుండి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపడుతున్న పోరుబాట సర్వేలో మండలంలోని అన్ని గ్రామాలలో పలు వార్డులలో మురికి కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణం లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. లింకురోడ్లుగా ఉన్న రహదారులను బీటీ రోడ్లుగా మార్చాలని కోరారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ప్రమాదంగా ఉందన్నారు.ప్రతి సంవత్సరం వేసవిలో ఈ సమస్య ఉత్పన్నమవుతున్న కూడా అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోకుండా ప్రజల పట్ల అలసత్వం వహిస్తున్నారని మండిపడ్డారు. గ్రామాలలో తాగునీటి కొరత లేకుండా మంచినీటి సరఫరా చేయాలని, గ్రామాలలో పూర్తిస్థాయిలో డ్రయినేజీలను నిర్మించాలన్నారు. గత వర్షాకాలంలో కూడా ఈ మండలంలో అనేక గ్రామాల్లో విష జ్వరాలతో, డెంగ్యూ వ్యాధులతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గూడాపూర్ నుండి కొరటికల్ మీదుగా చండూరుకు, మునుగోడు నుండి కొంపల్లి మీదుగా కల్వకుంట్ల గ్రామానికి, నల్గొండ నుండి కల్వలపల్లి నుండి పులిపలుపుల, ఇప్పర్తి నుండి గూడాపూర్‌ రహదారిని వెడల్పు చేసి రోడ్డు వేయాలి..కిష్టాపురం వెళ్లే ఇప్పర్తి నుండి మునుగోడుకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కిష్టాపురం శివారులో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీని రద్దు చేయాలని, తద్వారా ఈ ప్రాంతం మొత్తం కలుషితం అవడమే కాకుండా ప్రజలు అనేక రోగాల బారిన పడే ఆవకాశం ఉందన్నారు. తక్షణమే పనులు నిలిపివేసే పరిశ్రమను అక్కడి నుంచి తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వరకుప్పల ముత్యాలు, యాసరాణి శ్రీను, మిరియాల భరత్, వేముల లింగస్వామి, యాట యాదయ్య, కట్ల లింగస్వామి, పగిళ్ల మధు, చిఖాల లక్ష్మణ్, పగిళ్ల పరమేష్, కల్వలపల్లి గ్రామ కార్యదర్శి వంటిపాక అయోధ్య, వంటిపాక యాసరాని వంశీకృష్ణ, యాట శ్రీకాంత్ పాల్గొన్నారు.

షఫీవుల్లాను సన్మానించిన పటేల్ రమేశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



తెలంగాణ ప్రభుత్వ తరఫున అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా నియమితులైన సీనియర్ మాజీ కౌన్సిలర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు యండి షఫీవుల్లాను ఆదివారం స్థానిక నివాసంలో తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ షఫీవుల్లా న్యాయరంగంలో విశేష అనుభవం కలిగిన వ్యక్తి అని, ఆయన నైపుణ్యం ప్రభుత్వానికి ఎంతో ఉపయుక్త మవుతుందని కొనియాడారు. పార్టీకి, ప్రభుత్వానికి న్యాయపరమైన సలహాలు అందించడంలో ఆయన ప్రముఖ్యత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. షఫీవుల్లా తనను అభినందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ న్యాయ వ్యవస్థలో పారదర్శకతను కాపాడుతూ ప్రజాస్వామిక విలువలను ముందుకెళ్లేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీను, కాంగ్రెస్ నాయకులు దారావత్ వెంకన్న నాయక్,ఎడ్ల వీరమల్లు యాదవ్,తండు శ్రీను, ఫారుక్, న్యాయవాదులు, శ్రేణులు పాల్గొన్నారు.

పట్టుదలతోనే ప్రభుత్వ ఉద్యోగం

నవతెలంగాణ-వంపూరు



అన్ని అవకాశాలు ఉన్నా ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడానికి ఆపసోపాలు పడేవారు కొందరైతే.. కటిక పేదరికం ఓ వైపు వెక్కిరిస్తున్నా, కుంటుంబ లేకపోయినా మొదటి ప్రయత్నంలోనే ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి ఎంతో మంది నిరుద్యోగులకు ఈ యువకుడు ఆదర్శంగా నిలిచాడు. నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన వరికుప్పల ఇద్దయ్య, ఇద్దమ్మలకు ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరుఅమ్మాయిలు. ఇందులో చిన్నవాడైన రాజు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి 478 వ ర్యాంక్ సాధించి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2 ఉద్యోగానికి ఎంపికయ్యాడు. బాల్యం నుండే సరైన కంటి చూపు లేకపోయినా చదువు పై ఎంతో ఆసక్తి కనబరిచేవాడు. పదవ తరగతి వరకు గట్టుప్పల్ సిద్ధార్థ పైన్ స్కూల్, ఇంటర్ శ్రీ మేధా కాలేజ్ చౌటుప్పల్, డిగ్రీ నిజాం ఓయూ కాలేజీ, బీఈడీ ఆంధ్రా సెకండ్ ఎవరెస్ట్ కళాశాల మర్రిగూడలో చదివారు. విద్యాభ్యాసం కొనసాగించిన తెలిపారు.కోస్టింగ్చూనా అతని తండ్రి దయానిసేతో బాధపడుతుండగా తల్లి కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ రాజును చదివించింది. తమ పేదరికాన్ని చూసి కొంతమంది తన చదువు కొనసాగించడానికి సహకరించిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. గ్రూప్–1, గ్రూప్–2, గ్రూప్–3 పరీక్షలు కూడా రాశానని అందులో కూడా మంచిమార్కులు వచ్చి ఇంకా ఉన్నతస్థాయి ఉద్యోగం సంపాదిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కష్టాలను అధిగమించి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించిన రాజును కుటుంబసభ్యులతో పాటు, స్నేహితులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)



మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పన్నాల సంజీవరెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆదివారం సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంజీవరెడ్డి తనకు క్లాస్ మేట్ మంచి మిత్రుడు సర్పంచిగా పాత సూర్యాపేటకు గత పది సంవత్సరాల నుండి గ్రామపంచాయతీ అభివృద్ధికి చేసిన కృషిని అభివృద్ధిని కొని యాడారు. తదనంతరం గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పన్నాల అలివేలు వారి కుమారులు జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ గోపాగాని వెంకటనారాయణ గౌడ్ మాజీ మార్కెట్ వైస్ చైర్మెన్ ముద్దం కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తూడి నరసింహారావు ,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ ,మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్ ,సీనియర్ నాయకులు కసగాని బ్రహ్మంగౌడ్ ,మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, పగడాల ఉపేందర్ రెడ్డి,ముద్దం మధుసూదన్ రెడ్డి, గోపాగాని మల్లయ్య గుణిగంటి భిక్షం, మిర్యాల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

తరావీహ్ నమాజ్.. రంజాన్ ప్రత్యేక ఇబాదత్

నవతెలంగాణ-సూర్యాపేట



ఇస్లాం ధర్మంలో రమజాన్ నెల అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. ఈ నెలలో రోజంతా ఉపవాసం పాటించడం ముస్లిములకు విధిగా ఉంటుంది. ఇందులో భాగంగానే మజీద్‌లలో 30 రోజుల పాటు రాత్రి ఇషా నమాజ్ తర్వాత 20 రకత్‌ల తరావీ నమాజు చదువుతారు. అలాగే, రాత్రి వేళల్లో అల్లాహ్ ఆరాధనలో గడపడం ఎంతో పుణ్యకార్యమని ఇస్లాం చెప్తుబడింది. ఈ సందర్భంలోనే తరావీహ్ నమాజ్ ప్రాముఖ్యత పెరుగుతుంది. ఇది రమజాన్‌లో మాత్రమే ప్రత్యేకంగా చేయబడే సున్నత్–ఎ–మువక్కదా (ఖచ్చితంగా చేయాల్సిన సున్నత్)గా భావించబడుతుంది. తరావీ, రంజాన్ నెల రాత్రులను పవిత్రతతో నింపుతూ, అల్లాహ్ ధ్యానంలో మరింత మునిగే అవకాశం కలిగించే ఇబాదత్.తరావీ నమాజ్ ప్రాముఖ్యతను నబీ మహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) హదీస్‌లలో వివరించారు. ఆయన స్వయంగా ఈ నమాజ్‌ను చేసేవారు, తన అనుచరులను దీన్ని పాటించేలా ప్రోత్సాహించడం జరిగినది. అనేక మస్జిదుల్లో, ఇమామ్‌లు ప్రతి రోజు ఒక భాగం (పారా) చొప్పున రంజాన్ నెలంతా తిలావత్ చేస్తారు. తరావీ నమాజ్ అల్లాహ్ క్షమాపణను పొందటానికి గొప్ప మార్గం గా నిర్దేశించబడింది. ఈ ప్రత్యేక ప్రార్థన ద్వారా పాపాల నుండి విముక్తి పొందే అవకాశం లభిస్తుందని నమ్ముతారు. "అల్లాహ్‌కు దగ్గరయ్యే అత్యుత్తమ మార్గాల్లో తరావీ ఒకటి" అని ఇస్లామీయ పండితులు చెబుతారు. ఈ రాత్రి "వెయ్యి నెలలకు సమానం" అని ఖురాన్‌లో పేర్కొనబడింది. కాబట్టి పెద్దలైనా సరే ముస్లిం సోదరులు తరావీ నమాజ్‌లో పాల్గొంటూ అల్లాహ్ కృపను పొందేలా ప్రతి ఒక్కరూ శ్రమిస్తుంటారు. తరావీ నమాజ్ కేవలం ఓ భౌతిక ప్రక్రియ కాదు, అది మన ఆత్మను, మనిషి హృదయాన్ని మార్చగలదనే నిజం.

నమాజ్ మొత్తం 20 రకాత్లు..

తరావీహ్ నమాజ్ మొత్తం 20 రకాత్లు చదవడం వుంటుంది. ప్రతి రెండు రకాత్లు పూర్తయిన తర్వాత సలాం చెప్పడం సున్నత్. దీనిని ఇమామ్ వెనుక జమాతతోనూ చదవవచ్చు, లేదా ఒంటరిగా తహజ్జుద్‌లాగా చేసుకోవచ్చు. ప్రతి రోజు రాత్రి ఇషా నమాజ్ పూర్తయిన తర్వాత తరావీహ్ ప్రారంభమవుతుంది. దీనికి ప్రత్యేకమైన నియత్ అవసరం. ఇది పూర్తయిన తరువాత విత్ర్ విత్ర నమాజ్ కూడా చదవడం సున్నత్.ప్రవక్త (స.అ.వ) మాటల ప్రకారం తరావీహ్ నమాజ్ వల్ల అనేక ఆధ్యాత్మిక ప్రయోజనాలు ఉంటాయని హదీసులలో పేర్కొన్నబడింది. దీనిని భక్తితో చేయగలిగినవారు అల్లాహ్ నుండి విశేషమైన క్షమాపణలు పొందగలరు. ఈ నమాజ్ ద్వారా రమజాన్ రాత్రులను అల్లాహ్ జ్ఞాపకంలో గడిపినవారికి గొప్ప ప్రతిఫలం లభిస్తుందని హదీసులు చెబుతున్నాయి.ఇస్లామీయ ఆచారాలలో తరావీహ్ ఒక ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ఇది ముస్లిములకు తహజ్జుద్ నమాజ్ వంటి గొప్ప అవకాశాన్ని కల్పిస్తుంది. ముఖ్యంగా రమజాన్ చివరి పది రాత్రుల్లో దీనిని మరింత భక్తి శ్రద్ధలతో పాటించడం సున్నతేకై ఆచారం. ముస్లిములందరూ దీనిని పాటించడం వల్ల గొప్ప సమాజాన్ని సత్కార్యాలలో గడిపినవారిగా లిఖించబడతారు. అందువల్ల, రమజాన్ పుణ్య నెలలో తరావీహ్ నమాజ్ నిర్వహించడం ముస్లిములకు గొప్ప అనుగ్రహంగా ఉంటుంది. ఇది అల్లాహ్ క్షమాపణలు పొందే సాధనంగా మారుతుంది. ప్రతి ఒక్కరూ తమ స్థాయిలో దీన్ని పాటించి, రమజాన్‌ను ఆధ్యాత్మికంగా సఫలీకృతం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తుంటారు.

గ్రామపంచాయతీ స్థలాన్ని విక్రయించిన వారిపై చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్



బీబీనగర్ మండల కేంద్రంలోని వీజీపీ వెంచర్‌లో గ్రామపంచాయతీకి కేటాయించిన స్థలాన్ని ప్లాట్లు గా చేసి విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా వి జి పి వెంచర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 సంవత్సరంలో డీటీసీపీ అప్రూవల్ లేఅవుట్ ద్వారా సర్వే నెంబర్ 402, 403 తో పాటు 395, 396 లలో సుమారు 40 ఎకరాల తో వెంచర్‌చేశారన్నారు.డీటీసీపీ నామ్స్ ప్రకారం గ్రామపంచాయతీకి 10 శాతం స్థలాన్ని కేటాయించాల్సి ఉంది. ఈ మధ్యకాలంలో గ్రామపంచాయతీకి కేటాయించిన నాలుగు విగ్రహల స్థలాన్ని ప్లాట్లుగా చేసి వాటికి ఇంటి నెంబర్లు కేటాయించి ప్రైవేటు వ్యక్తులు విక్రయించినట్లు తెలిపారు. ప్లాట్ల విక్రయానికి సహకరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి పైన పై అధికారులు పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇట్టి ప్లాట్ లో ఇల్లు నిర్మాణం అయినట్లుగా గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇంటి నెంబర్లను కేటాయిస్తూ ఆన్లైన్ కూడా నమోదు చేశారన్నారు.ఇదే వీజీపీ వెంచర్ పక్కన 2004 సంవత్సరంలో సిపిఎం చేసిన పోరాట ఫలితంగా ఏర్పడ్డ ఇందిరమ్మ కాలనీలో సొంత ఇండ్లను నిర్మించుకున్న వారి దగ్గర ఇంటి ఇన్ని పన్నును వసూలు చేసి ఇంటి నెంబర్లను కేటాయించాలని కాని పంచాయితీ కార్యదర్శి వారి వివరాలను ఆన్లైన్ నమోదు చేయకుండా కేవలం రిజిస్టర్ రికార్డు (ఆఫ్ లైన్) మాత్రమే నమోదు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. తాము ఇప్పటికిసారలా విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ అధికారి పైన స్తుతం ఉన్న మండల పంచాయతీ అధికారి పైన వీరికి సహకరించిన పై అధికారుల ఆయన చర్యలు తీసుకొని బీబీనగర్ లో వివిధ కాలనీలలో సొంత ఇల్లు నిర్మాణం చేసుకొని ఇంటి పన్ను చెల్లిస్తున్న వారి వివరాలను వెంటనే ఆన్ లైన్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సిపిఎం చేసే పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,నాయకులు దండబోయిన శ్రీశైలం, మేకోటి భిక్షపతి, రాంబాబు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

తాటి చెట్టు పైనుండి కింద పడి గీత కార్మికునికి గాయాలు

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండలం లోని పాతర్లపాడు గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు తండు రాములు (60) ఆదివారం సాయంత్రం రోజు మాదిరి తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారీ కింద పడటంవల్ల కుడి తొంటి తొలగి కుడి భుజం బలంగా తగలడం వల్ల కదలలేక పోతున్నాడు. తలకు బలమైన దెబ్బ తగిలి కాళ్లకు చేతులకు బలంగా గాయాలు అయ్యాయి . తోటి గీత కార్మికుల సహాయం తో 108 ద్వారా సూర్యాపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తరలించారు .ప్రస్తుతం చికిత్స పొందుతునాడు. గీతా వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ఇతనికి తక్షణమే ప్రభుత్వం నుండి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని. బీసీ కార్పొరేషన్ నుండి ఆర్థిక సహాయం 15000 ఇచ్చి పేద గీత కార్మికున్ని ఆదుకోవాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు సొసైటీ అధ్యక్షులు బత్తుల వెంకన్న డిమాండ్ చేశారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్, కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్



మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన బత్తుల విష్ణు అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్నందున ఆదివారం ట్రాక్టరును సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. మండలంలో ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని 5 లక్షల రూపాయలు జరిమానా చెల్లించే విధంగా స్థానిక తహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేపిస్తామని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. మండల పరిధిలో ఏటివెంట ట్రాక్టర్ వెళ్లకుండా జెసిబి సహాయంతో గాతులు తవ్వించారు.

మిల్లర్లపై ప్రభుత్వం మెతక వైఖరి !

- ధాన్యం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మిల్లర్లు
- బకాయిల్లో 8 మిల్లులు రాష్ట్రంలోనే టాప్
- 16 నెలలుగా ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



మిల్లర్లపై ప్రభుత్వం అనుసరిస్తున్న మెతక వైఖరి కారణంగానే ధాన్యం ఇవ్వాల్సిన రైస్ మిల్లర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో సివిల్ సప్లై శాఖ టెండర్ల ద్వారా అమ్మకాలు చేసినా ధాన్యం గుత్తేదారునికి ఇవ్వని మిల్లర్లు జిల్లాలో ఎనిమిది మంది ఉన్నారు. ఈ ఎనిమిది మంది మిల్లుల నుండి రావలసిన దాన్యం విలువ రూ.273 కోట్లు. వివిధ కారణాలు, సాకులు, చూపెట్టుకుంటూ 16 నెలలుగా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను ఖాతరు చేయడం లేదు. ఈ 8 మిల్లులు బకాయిలలో రాష్ట్రంలోనే టాప్ నెంబర్‌లో ఉన్నాయి. వారు ఇవ్వడం లేదా లేకపోతే వద్దనుకుంటున్నారా, అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా తాజాగా ఆ ధాన్యం అప్పగించేందుకు ప్రభుత్వం మరో మూడు నెలలు గడువు పెంచి మరో అవకాశం ఇచ్చింది. ఇటీవలే రాష్ట్రానికి సంబంధించిన ఒక సంస్థ ధాన్యం అక్రమార్కులపై నేరుగా సీబీఐ డైరెక్టర్ జోనల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది.

ప్రభుత్వం ఐకెపి కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగలు చేసిన ధాన్యం నాణ్యత లేదని మిలర్లు ఆందోళన వ్యక్తం చేయడంతో 2022-23 యాసంగి ధాన్యం గ్లోబల్ టెండర్ ప్రక్రియ ద్వారా అమ్మింది. ధాన్యం అమ్మే నాటికి దాన్ని అప్పటికే మిల్లులకు కేటాయించారు. రకరకాల కారణాలు చెబుతూ వారు ధాన్యాన్ని తమకే అమ్మాలని కోరుతూ వేలంలో దక్కించుకున్నా గుత్తేదారునికి ధాన్యం అప్పగించడం లేదు. దీనిపై ప్రభుత్వంలో చర్చలు కూడా జరిగాయి. అయినా పరిష్కారం లభించకపోవడంతో చివరికి ధర విషయంలో తేడా ఉండటంతో ప్రభుత్వం ఆ ధాన్యాన్ని వేలం ద్వారా అమ్మకాలు జరిపింది. ఆ తర్వాత ధాన్యాన్ని అప్పగించకపోవడం వల్ల టెండర్ దారులు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సొమ్మును ఇవ్వటం లేదు, మిల్లర్లు ధాన్యం ఇవ్వడం లేదు. రకరకాలుగా ఒత్తిడి తీసుకురావడంతో కొందరు మిల్లర్లు అప్పగించారు. 15 నెలలు దాటినా నేటికీ కొందరు అప్పగించని వారు ఉన్నారు. అందులో గరిడేపల్లి, నేరేడుచర్ల, తిరుమలగిరి కోదాడ, ప్రాంతాలకు చెందిన మిల్లర్లు ఉన్నట్లు సమాచారం.

గుత్తేదారు నుంచి ప్రభుత్వానికి రావలసిన బకాయిలు మొత్తం చెల్లించేందుకు మిల్లర్లు బకాయి ధాన్యం గుత్తేదారునికి అప్పగించేందుకు తాజాగా ప్రభుత్వం గడువు మరోసారి పెంచింది. డిసెంబర్ 31తో గడువు ముగిసినప్పటికీ మిల్లర్లు మరికొంత సమయం కోరడం వల్ల గడువు పెంచినట్లు సమాచారం. ఈ విధంగా మిల్లర్లు ధాన్యం అప్పగించడం కోసం గడువు పెంచమని అడగటం ప్రభుత్వం పెంచుకుంటూ పోవడం ఇదంతా షరా మామూలుగానే జరుగుతుంది ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఆ ఆ రైసు మిల్లర్ల నుండి దాన్యం తీసుకోవడం కష్టమేనని పలు రకాలైనటువంటి అనుమానాలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం సివిల్ సప్లై శాఖ అధికారులు డిఫాల్ట్ మిల్లర్ల నుండి బకాయిలు రావటానికి పటిష్టమైనటువంటి నిబంధనలను తయారుచేసి ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి ఆ మిల్లర్లపై ఒత్తిడి తెస్తేనే తప్ప వారి నుండి డబ్బులు రావటం ప్రభుత్వానికి ఇబ్బందిగానే ఉంటుంది. ఇంకా కొంతమంది మిల్లర్లు తమ తెలివితేటలను ఉపయోగించి వివిధ సాకులను చూపుకుంటూ చెప్పుకుంటూ కోర్టులలో కేసులు వేసి కాలయాపన చేసే అవకాశం ఉంటుందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు .గతంలో పనిచేసిన సివిల్ సప్లై శాఖ అధికారుల అవినీతి అక్రమాలు రాజకీయ నాయకుల జోక్యం, మరియు మిల్లర్ల స్వార్థం, దురాశ వల్లనే ఈ బకాయిలు ఏర్పడ్డాయి ప్రభుత్వానికి గుదిబండగా కోట్ల రూపాయలు బకాయిలు ఏర్పడ్డాయి విచిత్రం ఏమిటంటే బకాయి పడ్డ రైస్ మిల్లులో ధాన్యం లేకపోవడం ఆ ధాన్యం వారు ఎప్పుడో అమ్ముకోవడం జరిగింది ప్రస్తుతం దాన్యం కొని ప్రభుత్వానికి ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది అందువల్లనే గడువుల మీద గడువులు తీసుకుంటున్నారు గుత్తేదారునికి సకాలంలో అప్పగించడం లేదు.

భగత్‌సింగ్ నేటి యువతకు ఆదర్శం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శమని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఆదివారం భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ విగ్రహం నుండి పెదగడియారం వరకు కాగడాల ర్యాలీ నిర్వహించి పెద్దగడియారం సెంటర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి తరానికే కాదు నేటి యువతకు భగత్ సింగ్ ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన అంతం కావాలని, ప్రాణ త్యాగం చేసిన షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల మరణం స్వాతంత్ర పోరాట కాంక్ష మరింత బలపడిందని అన్నారు. స్వాతంత్రం కోసం పోరాడిన అత్యంత విప్లవకారులు విప్లవం ద్వారా మాత్రమే స్వాతంత్రం చిందించగలరని భావించిన వారిలో భగత్‌సింగ్ ఒకరని కొనియాడారు. అస్పృశ్యతా దురాచారంపై తిరుగుబాటు కోసం యువకులతో కూడిన సామాజిక విప్లవ సంస్థను స్థాపించేందుకు భగత్ సింగ్ ప్రయత్నించారు. ఒక్క అంబేడ్కర్‌ను మినహాయిస్తే, భగత్‌సింగ్ అర్థం చేసుకున్నట్లుగా కుల సమస్యను ఏ సంస్కర్త కూడా అర్థం చేసుకోలేదు. భగత్‌సింగ్ స్వాతంత్ర్య పోరాటంలో వీర మరణం పొందిన యోధులలో ఆయన ప్రథముడన్నారు. వారి దృష్టిలో విప్లవం అంటే 'ప్రజల ద్వారా ప్రజల కోసం రాజకీయ అధికారాన్ని సాధించడమే...' ప్రజలను సంఘటిత పరచడం, సిద్ధాంతాలకు సాన పట్టడం ద్వారానే అది సాధ్యమవుతుందని భగత్ సింగ్ కు బాగా తెలుసు. 'బాంబులు, పిస్తోల్ ద్వారా విప్లవాన్ని తీసుకు రాలేమనే' విషయం కూడ తెలుసు. ఒక రకంగా చెప్పాలంటే విప్లవం, శ్రామిక రాజ్యం, సమానత్వ సిద్ధాంతాల మీద ఆధార పడిన సామ్యవాద వ్యవస్థను స్థాపించే కార్యక్రమాన్ని భారత దేశ ప్రజలకు పరిచయం చేసిన గొప్ప యువ మేధావి భగత్ సింగ్. 'సామాజిక ఉద్యమంతో విప్లవాన్ని పుట్టించండి. రాజకీయార్థిక విప్లవం కోసం నడుం బిగించండి. దేశానికి పునాదులు, నిజమైన శక్తి మీరే' అని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఇంకో 10, 15 ఏళ్ల బతికి ఉంటే దేశ స్వరూప స్వభావాలే మారిపోయేవి.1929 ఏప్రిల్ 8న పార్లమెంటు హాల్లో తమ స్వాతంత్య కాంక్షలు తెలియడానికి బాంబు వేశామే తప్ప ఎవరిని హత్య చేయటానికి కాదంటూ ధైర్యంగా న్యాయస్థానంలోనే ఆయన ప్రకటించారు. బ్రిటిష్ ప్రభుత్వం మార్చి 23న ఉరిశిక్ష వేశారని, దేశం కొరకు ప్రాణ త్యాగం చేసిన భగత్ సింగ్ రాజ్ గురు శఖ్ దేవ్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగటమే నేటి యువత కర్తవమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం నర్సిరెడ్డి పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ ,అద్దంకి నరసింహ , దండెంపల్లి సరోజ, కోట్ల అశోక్ రెడ్డి, పాక లింగయ్య ఊట్కూరి మధుసూదన్ రెడ్డి భూతం అరుణ పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, గుండాల నరేష్, మారగోని నగేష్, గంజి నాగరాజు, కందుల అశోక్ ,మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, శంకర్ నరేష్ కిరణ్ కార్తీక్ రాజేష్ లావణ్య సర్దార్ అలీ వెంకన్న ఆవుల గిరి, సైఫ్ ఉమా మంజుల తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్న రాజ్ ఆధ్వర్యంలో రైతులతో ధర్నా

నవతెలంగాణ-నకిరేకల్



ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మెయిన్‌సెంటర్‌లో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ముందు రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేస్తామన్న హామీలు నేటికీ అమలు కాలేదన్నారు.రూ.2 లక్షల పైచిలుకు రుణమాఫీ చేయలేమని వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించడం దురదృష్టకరమన్నారు.కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ చల్లా కృష్ణారెడ్డి, నాయకులు, చెరుకు వెంకటాద్రి, ఊట్కూరి ఏడుకొండలు, చింతమల్ల శ్రీను, పాలడుగు ఏసు, బొడ్డు వెంకన్న, జేరిపోతుల అంజయ్య శంకర్, రామ్‌బ్రహ్మచారి, వెంకన్న, మండలం కృష్ణ, సోములు పాల్గొన్నారు.

బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం: డీఎస్పీ రవి

నవతెలంగాణ-చివ్వెంల

చివ్వెంల రోడ్డు ప్రమాదానికి ముఖ్య కారణమని, ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో పాటు కారు నడుపుతున్న డ్రైవర్ కూడా మద్యం సేవించినట్లు దానితోపాటు అతివేగం, కారులో 11 మంది ప్రయాణిస్తున్నట్లు గుర్తించామని డీఎస్పీ రవి తెలిపారు. మరొకరు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరిగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలిస్తున్నామని ప్రయాణిస్తున్న వాహనం సీటు కెపాసిటీ నుంచి ప్రయాణించొద్దని రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలని పేర్కొన్నారు ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని జాగ్రత్తగా డ్రైవ్ చేయటం వల్ల ప్రమాదాలు సంభవించ వచు అని పేర్కొన్నారు

ఎండిపోయిన పంటలకు ఎకరానికి రూ.30వేల పరిహారం ఇవ్వాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారం రైతులకు ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం భువనగిరి మండలంలోని నందనం గ్రామ పరిధిలో సింగిరెడ్డిగూడెంలో ఎండిపోయిన వరి పంట పొలాలను పరిశీలించారు.రైతులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్నేరువాగుకు చెక్‌డ్యామ్ గ్రౌండ్ వాటర్ తగ్గిపోవడం వల్ల బోర్లలో నీళ్లు తగ్గడంతో సుమారు 20 నుంచి 30 ఎకరాల వరకు పొలాలు ఎండిపోతున్నాయన్నారు. చేతికి అందిన పంట ఎండిపోతుంటే రైతులు దిక్కు దోచని స్థితిలో రైతులు ఉన్నారన్నారు. రైతు బొక్క భూపాల్‌రెడ్డి నాలుగు ఎకరాల పొలం ఎండిపోవడం తో ఆందోళన చెందుతున్నాడన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేష్, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు స్వరూపంగా ప్రకాష్, మండల కమిటీసభ్యులు కొండాపురంయాదగిరి, శాఖ కార్యదర్శి కొల్లూరు సిద్దరాజు, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాల అభివృద్ధి అస్తవ్యస్తం

- నిలిచిపోయిన కేంద్ర, రాష్ట్ర నిధులు
- పేరుకే స్పెషల్ అధికారులు పట్టించుకున్న దాఖాల్లేవు
- అప్పులు చేసి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములవుతున్న పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ-చండూరు



రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు గ్రామాల్లో స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించకపోగా గ్రామాల్లో స్పెషలాధికారుల పాలన పెట్టారు.గ్రామాల అభివృద్ధిని పట్టించుకోవాల్సిన స్పెషల్ అధికారులు ఏ గ్రామాన్ని పట్టించుకో కపోవడంతో పంచాయతీ కార్యదర్శులు గ్రామ అభివృద్ధి కోసం అప్పులు చేసి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారు.స్పెషల్ అధికారుల పాలన ఉండడంతో కేంద్రం నుంచి గ్రామ పంచాయతీకి రావలసిన నిధులు కేంద్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం సైతం గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేసిన దాఖలాలు ఎక్కడా లేవు.దీంతో గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శులు తమ జీవితాలు సైతం గ్రామ అభివృద్ధి కోసం పెడుతూ అప్పుల పాలవుతున్నారు.ఇటు కుటుంబాన్ని పోషించలేక గ్రామపంచాయతీ అభివృద్ధి చేయలేక ఏ గ్రామంలోనైనా సమస్యలు పరిష్కరించ లేక పంచాయతీ కార్యదర్శులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించి, గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులను వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి: సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ్యగౌడ్

గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని గ్రామాలకు రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలి. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజాప్రతినిధులు లేకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ నిధులను విడుదల చేయడం లేదు. కేంద్రం నిధులు లేక రాష్ట్ర ప్రభుత్వం నిధులు లేక గ్రామాలు అభివృద్ధి కుంటుపడుతున్నాయని, గ్రామాలలో సమస్యలు పరిష్కరించేందుకు పంచాయతీ కార్యదర్శులు అప్పుల పాలవుతున్నారు. రానున్న వేసవికాలంలో ప్రజలకు తాగునీరు నష్టాలు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం వెంటనే నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రూ.2 లక్షల వరకు అప్పు చేశాం: బంగారుగడ్డ గ్రామపంచాయతీ సెక్రెటరీ కోటేష్

చండూరు మండలం గ్రామ పరిపాలన మెయింటెనెన్స్ కోసం రూ.2 లక్షల వరకు అప్పు చేశాం. గ్రామంలో రోజువారి ఖర్చులకోసం ట్రాక్టర్ కు డీజిల్, వేసవి దృష్ట్యా బోరు మోటార్ రిపేర్లు,పైపులైన్ లీకేజీలు,వీధిలైట్లు, కోసం ఖర్చు చేశాం. ప్రభుత్వ నుండి ఇంతవరకు పైసా రాలేదు.గత సంవత్సరం రూ. 60,000 డబ్బులు కూడా ఇంతవరకు రాలేదు.రూ.50,000ల చెక్కులు పెండింగ్‌లో ఉన్నాయి.ప్రభుత్వం స్పందించి వెంటనే నిధులు విడుదల చేయాలి.

ఎల్లారెడ్డిగూడెంలో సర్వీస్ రోడ్డు పనులు పూర్తి చేయాలని రాస్తారోకో

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఆదివారం రోజు ఎల్లారెడ్డిగూడెం లో నిర్మానుషంగా ఉన్న సర్వీస్ రోడ్డు పనులు తొందరగా చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి-అద్దంకి హైవేపై రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీఎస్పీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మాట్లాడుతూ ఈ రోడ్డు పనులు చేపట్టి దాదాపు ఆరు నెలలు గడుస్తున్న ఇంతవరకు రోడ్డు పూర్తి చేయలేదని, సర్వీస్ రోడ్డు 16 ఫీట్లు వేయాల్సి ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రం 8 ఫీట్లు సర్వీస్ రోడ్డు మూడు ఫీట్లు డ్రయినేజీతో కుదించారన్నారు.ల్యాండ్ అక్విషన్‌లో భూమి తీసుకున్నప్పటికీ రోడ్డు వెడల్పు చేయడంలో కుదించడం చాలా ఇబ్బందికరమన్నారు. దీనివలన ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. అంతేగాకుండా ఇక్కడ ప్రతినెలా అమవాస్యకు లక్ష మందికి తగ్గకుండా చెరువుగట్టు దేవస్థానానికి వస్తుంటారన్నారు.నిత్యం భక్తులు తిరుగుతూనే ఉంటారని, గత ప్రభుత్వం మాటల్లో దులిపేసుకున్నన్నారు. పక్క గ్రామం,సొంత మండలమైనందున ఈ రోడ్డుకు నిధులు కేటాయించి ఇక్కడ ఉన్న సమస్యపై దృష్టి పెట్టి తొందరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ మాజీ ఎంపీటీసీ కుమ్మరి శంకర్ మాట్లాడుతూ రోడ్డు వైనింగ్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అంతేకాకుండా వారి ఉపాధి కోసం మేకలు,గేదెలు,ఇండ్లు కట్టుకోవడానికి రేకులను కొన్ని వస్తువులను కొంతమంది లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు.ఈ రోడ్డులో భూములు కోల్పోయిన ప్రతి లబ్ధిదారునికి నష్టపరిహారం చెల్లించాలని రోడ్డు తొందరగా పూర్తి చేయకపోవడం వలన గుంతలు తీసి ఉండడం వలన అక్కడ మురికిడ్రయినేజీ, నీళ్ల జామై మిషన్ భగీరథ నీళ్లలో కలుషితం జరుగుతున్నదన్నారు. దీంతో కాలనీవాసులు విషజ్వరాల బారిన పడుతున్నారన్నారు.అటువైపు వెళ్లే జనాలు రోడ్డు మట్టి తీయడం వలన డ్రయినేజీని దాటలేక వృద్ధులు, వితంతువులు,పిల్లలు గేదెలు మేకలు, కింద జారిపడి కొంతమంది తలకాయలకు కుట్లుపడి గాయాలపాలవుతున్నారన్నారు.సమస్యను పరిష్కరించకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకుపెద్దులు, ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి, శాఖ కార్యదర్శిలు దండు నాగరాజు, దండు శ్రీను, సహాయ కార్యదర్శి అంతటి సత్యనారాయణ, బీఎస్పీ నాయకులు మేడివాసు, అశోక్, సిరిపంగి దిలీప్, దండు శంకర్, హుస్సేన్,బొంగు లింగయ్య, భామండ్లపల్లి సైదులు, గురువు ఎల్లయ్య, కొండూరి యాదయ్య, బొడ్డుపల్లి శ్రీను,చిక్కుల సుగుణమ్మ, పార్వతమ్మ,రాములు, భిక్షం పాల్గొన్నారు.

'పిల్లలకు మద్యం, పొగాకు ఉత్పత్తులు అమ్మవద్దు'

నవ తెలంగాణ-సూర్యాపేట

బహిరంగంగా మద్యం తాగడం, ధూమపానం (సిగరెట్) చేయడం, ప్రభుత్వ నిషేధిత గుట్కా అమ్మడం, లాంటివి చట్టరీత్య నేరమని జిల్లా ఎస్పీ నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా వ్యాప్తంగా నిఘా ఉంచామని, అక్రమ సిట్టింగ్‌లు, బహిరంగంగా మద్యం తాగడం, సిగరెట్ తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ప్రభుత్వ నిషేధిత గుట్కా అమ్మకాలు చేయవద్దని పేర్కొన్నారు. ఇలాంటి వాటికి పిల్లలు అలవాటు పడి తప్పుడు మార్గం లోకి వెళ్ళే అవకాశం ఉన్నదని తెలిపారు. బహిరంగంగా మద్యం తాగడం ఎదుటివారికి ఇబ్బంది కరంగా ఉంటుందని ఇలాంటివి చేయడం బాధ్యతగల పౌరుల లక్షణం కాదన్నారు. పట్టణ న్యూసెన్స్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. మైనర్ పిల్లలకు మద్యం, పొగాకు ఉత్పత్తుల లాంటి మత్తు పదార్థాలను అమ్మవద్దని హెచ్చరించారు. వీటి వల్ల పిల్లలు చెడు వ్యసనాలకు అలవాటు పడి నేరాలకు పాల్పడే అవకాశం ఉన్నదని, పిల్లల భవిష్యత్తు అంధకారం అవుతుందని పేర్కొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ వ్యాధి పట్ల అప్రమత్తత కలిగి ఉండాలని వెన్నెల ఆసుపత్రి వైద్యులు నరేష్ మామిడి అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా టీబీవ్యాధిని అరికడదాం దేశాన్ని కాపాడుదాం అనే నినాదంతో వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎంజీ రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహం నుంచి మినీ ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన 2 కె మారథాన్ రన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మైకో బ్యాక్టీరియా ట్యూబర్ క్యులోసిస్ బ్యాక్టీరియా వలన వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. దీనివల్ల 5 లక్షల మంది ఇన్ఫెక్షన్స్ సోకి సంవత్సరానికి లక్ష మంది దేశవ్యాప్తంగా మరణిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కోట్లు క్షయ వ్యాధికి సంబంధించి బడ్జెట్లో కేటాయిస్తుందని చెప్పారు. పోషకార లోపం బారిన పడి క్షయ వ్యాధికి గురైన వారికి బ్యాంక్ ఖాతాలో 500 రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుందని పేర్కొన్నారు. క్షయ వ్యాధిపై వెన్నెల ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన ఇంగ్లీష్ మీడియం పోటీల్లో ప్రథమ బహుమతి ఏనుభాముల జడ్.పి.హెచ్.ఎస్ రూ.3 వేలు, ద్వితీయ బహుమతి అక్షర కాన్సెప్ట్ స్కూల్ రూ.2వేలు, తృతీయ బహుమతి రామన్ కాన్సెప్ట్ స్కూల్, మాంటిస్సోరి స్కూల్ బహుమతులు వెయ్యి రూపాయలు, తెలుగు మీడియంలో ఎంఏఎం జడ్పీహెచ్ఎస్ ప్రథమ బహుమతి, సూర్యాపేట జడ్పిహెచ్ఎస్ ద్వితీయ బహుమతి, సిద్ధార్థ హై స్కూల్ తృతీయ బహుమతులను 20 మంది విద్యార్థులకు కన్సోలేషన్, సీల్డ్ మెమెంటో పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను. అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్లు భయ్యా నారాయణ యాదవ్, భయ్యా దయాకర్ యాదవ్, మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, పర్యావరణ ఇంజనీర్ శివ ప్రసాద్, సురేష్, యోగ గురువు నాగేశ్వరరావు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్, వెన్నెల ఆస్పత్రి సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బతుకు దెరువుకు వచ్చి మృత్యువాత

నవ తెలంగాణ-మద్దిరాల

రాష్ట్రం కానీ రాష్ట్రంకు బ్రతుకు తెరువు వచ్చి మృత్యువాత పడిన ఘటనల మండలంలోని కుంటపల్లి సమీపంలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. ఎస్సై వీరన్న తెలిపిన వివరాలు ప్రకారం కృష్ణాజిల్లా నూజివీడు మండలం దేవుని అగిరిపల్లి గ్రామానికి చెందిన చల్లంచర్ల యాకుబ్ బతుకుదెరువు కోసం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం రామంజపురం గ్రామంలో మామిడి తోటలు పట్టి వాటి ఆదాయంతో జీవనం కొనసాగిస్తున్నారు. ఆదివారం ఉదయం మద్దిరాల మండలం కుంటపల్లి గ్రామంలో మామిడి తోట చూడడానికి వస్తుండగా ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ అదుపుతప్పి కింద పడడంతో తలకు బలమైన తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందాడు బంధువు కొమదగిరి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తూ దర్యాప్తు చేస్తున్నట్లు శవపరీక్షల నిమిత్తం సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలించారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

రూ.రెండు లక్షల పైచిలుకు రైతు రుణాలను ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సువర్ణ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రూ. రెండు లక్షల పైచిలుకు రుణం తీసుకున్న రైతులు రూ.2 లక్షల మినహాయించి మిగిలిన అమౌంట్ ను బ్యాంకులో చెల్లించినట్లయితే రుణమాఫీ వర్తిస్తుందన్నారు.ప్రకటించిన ప్రభుత్వం నేడు ఆ ప్రకటనను విస్మరించి రెండు లక్షల రైతులను విస్మరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఆధార్, రేషన్, పాస్ పుస్తకంలో రైతులకు సంబంధించి ఎలాంటి తప్పులు ఉన్న వాటిని సరిచేసి రైతు రుణమాఫీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో నీటి ఎద్దడి ఏర్పడిందని, ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్ల తాగునీటికీ సమస్య ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు ఐపీకి ఐకెపి కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పదవ తరగతి తెలుగు పరీక్ష పత్రం లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అధికార పార్టీ ఎమ్మెల్యే అనుచరులే లీకేజీకి కారకులని ఆరోపించారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, నాయకులు గొర్ల వీరయ్య, సామ శ్రీనివాస్‌రెడ్డి, దైద పరమేశం, రాచకొండ వెంకన్న, గణేష్, యానాలలింగారెడ్డి, రాచకొండ శ్రవణ్, పల్లెవిజయ్, జానయ్య పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మద్దిరాల

విద్యుద్ఘాతంలో ఓ రైతు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని చిన్న నెమిలలో గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై వీరన్న తెలిపిన వివరాలు ప్రకారం చిన్న నేమిల గ్రామానికి చెందిన యాట సైదులు(55) పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురికాగా చికిత్స నిమిత్తం సూర్యాపేట తీసుకెళ్లి మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని ఉస్మానియా ఆస్పత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందాడు. యాట సందీప్ ఫిర్యాదు మేరకు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరన్న తెలిపారు.

జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలి

- జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమీకి రూ.50 కోట్లు అదనంగా కేటాయించాలి
- జర్నలిస్టులు కూడా స్వీయ నియంత్రణ పాటించాలి
- టీడబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉద్యోగులకు మాదిరిగా జర్నలిస్టులకు కూడా ప్రత్యేక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల, విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో నిజాలను నిర్భయంగా వెలికి తీస్తున్న జర్నలిస్టులపై బెదిరింపులు దాడులు అధికమయ్యాయని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులకు రక్షణ కల్పించే బాధ్యత ప్రభుత్వాన్నిదేనన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. అక్రిడేషన్ల గడువు తీరిపోయినప్పటికీ ఇప్పటికే మూడు పర్యాయాలు వాయిదా వేస్తూ గడువు పెంచడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వం చొరవ చూపి వెంటనే అక్రిడేషన్ కార్డులు హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఢిల్లీ మహారాష్ట్ర తమిళనాడు రాష్ట్రాలలో మాదిరిగా ప్రత్యేక చట్టాలు తీసుకురావాలన్నారు. కేరళ, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల మాదిరిగా తెలంగాణలో రిటైర్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. పదివేల కు తగ్గకుండా జర్నలిస్టుల చివరి మజిలీ సాఫీగా సాగేందుకు పెన్షన్ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. మహిళా జర్నలిస్టుల రక్షణ కోసం ప్రభుత్వం మీడియా యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకువచ్చి రాత్రివేళ ఇంటికి క్షేమంగా చేరుకునేందుకు ప్రైవేట్ రవాణా సౌకర్యం కల్పించా లన్నారు. గత ప్రభుత్వం ప్రెస్ అకాడమీకి 100 కోట్లు కేటాయిస్తానని చెప్పినప్పటికీ అందులో సగం కూడా కేటాయించలేదని, ఈ ప్రభుత్వమైనా జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమీకి 50 కోట్లు జమ చేయాల న్నారు. జర్నలిస్టులకు సాంకేతిక శిక్షణా తరగతులు ప్రభుత్వమే ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టులు కూడా పత్రికా విలువలను పెంచేందుకు స్వీయ నియంత్రణ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుండ మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మనోజ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు గుండెపురి వెంకన్న, జిల్లా అధ్యక్షుడు అయూబ్, గౌరవ అధ్యక్షుడు ఖాజా హమీదుద్దీన్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మంద సైదులు, గద్దల జయరాజ్, కందుల రాంప్రసాద్, పాలకూరి నాగరాజు, నాగేందర్, ఉప్పతల మహేష్, సురేష్ పాల్గొన్నారు.

రజక వృత్తిదారులకు బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

రజక వృత్తిదారుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.1000 కోట్లు కేటాయించి వారి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే బోయిన వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రం తో పాటు పల్లెర్ల గ్రామాల్లో రజక వృత్తిదారుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నిక రజక సంక్షేమం కోసం రూ.25 వేల కోట్లు బడ్జెట్‌ను కేటాయిస్తామని హామీ ఇచ్చిందన్నారు. 2025- 26 సంవత్సరంలో రాజక వృత్తిదారుల సంక్షేమానికి 1000 కోట్లు అవసరం ఉండగా, కేవలం 200 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందని, ఉచిత విద్యుత్ పథకానికి 150, మోడ్రన్‌దోబీఘాట్ల నిర్మాణానికి రూ.50 కోట్లను కేటాయించారని విమర్శించారు. జీవో నెంబర్ 102 ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రులలో, కాలేజీలు, పోలీస్ బెటాలియన్లు, వివిధ దేవస్థానంలోని వృత్తిని కాంట్రాక్టర్లకు కాకుండా రజక సొసైటీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ కళాదారులు ఎలిమినేటి నాగేష్ జిల్లా కమిటీ సభ్యులు ఎలిమినేటి మురళీకృష్ణ నాయకులు పైళ్ల ప్రశాంత్,వెలుమకన్న సత్యనారాయణ, ఎలిమినేటి వెంకటేష్, పోతుగంటి ఉప్పలయ్య ప్రశాంత్, శ్రీను, రాములు, సురేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరిలో హ్యాపీనెస్ పెంచాలి

నవతెలంగాణ-సూర్యాపేట

భారత్ భూటాన్ మధ్య గొప్పగా సత్సంబంధాలు కొనసాగుతున్నాయని భూటాన్ ప్రభుత్వ భారత రాయబారి సుధాకర్ దలైలా అన్నారు. ఈనెల 20న భూటాన్ రాజధాని తీంపులో జరిగిన ఇంటర్నేషనల్ హ్యాపీనెస్ డే సదస్సుకు హాజరు అయిన భారత బృందం మర్యాద పూర్వకంగా భూటాన్‌లోని భారత రాయబారి సుధాకర్ దలైలాను కలిశారు. ఈ సందర్భంగా భారత్, భూటాన్ దేశాల సత్సంబంధాలపై, పలు అంశాలపై చర్చించారు. భూటాన్ భారత రాయబారి సుధాకర్ దలైలా మాట్లాడుతూ ప్రతి మనిషి సంతోషంగా ఉండే విధంగా భూటాన్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వివరించారు. అసోసియేషన్ ఆఫ్ బుద్దిస్టు టూర్ ఆపరేటర్స్ (ఎబిటిఓ) అంతర్జాతీయ అధ్యక్షులు మల్లేపల్లి లక్ష్మయ్య మాట్లాడుతూ భారత దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే బుద్దిస్ట్ పర్యాటకుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. హ్యాపీ నెస్ ఇండెక్స్‌పై తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాలలో ప్రచారం నిర్వహించేలా చూడాలని కోరారు. అనంతరం ప్రతినిధి బృందం భూటాన్ స్టడీస్ సెంటర్‌ను సందర్శించింది. ఈ కార్యక్రమములో యూజిసి మాజీ ఛైర్మెన్ ఎస్ కె తోరట్,సూర్యాపేటకు చెందిన తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి మాజీ ఛైర్మెన్ ఆర్ లింబాద్రి పాల్గొన్నారు.

కమీషన్ కోసమే వాటర్ ట్యాంకుల నిర్మాణం

నవతెలంగాణ-భువనగిరి

పట్టణంలోని హుస్నాబాద్‌లో ఇందిరమ్మకాలనీలో పెద్ద నీటిట్యాంకులను కమీషన్ల కోసమే కట్టారని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ విమర్శించారు. ఆదివారం కాలనీలో పోరుబాట సందర్భంగా కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఇండ్లు నిర్మించి సుమారు 15 ఏండ్లవుతున్నా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కనీసం మంచినీరు రోజుకు రూ.50 చొప్పున డబ్బులు ఇస్తేనే వాటర్ పోస్తున్నారన్నారు.రోడ్లు,డ్రయినేజీ లేక దోమలతో అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు.రోడ్లు అధ్వానంగా తయారయ్యాయన్నారు.అర్బన్ కాలనీలో అండర్ డ్రైవ్ ప్రభుత్వం నుండి డబ్బులు మంజూరైనా కొంతవరకు అండర్ డ్రైన్లు కట్టి వదిలేశా రన్నారు. శ్మశానవాటికకు కొంత వరకు ప్రహరీ కట్టి చిన్న రోడ్డులో ఇండ్ల మధ్య నుండి శివాలయం తీసుకెళు న్నారన్నారు. సోమవారం కాలనీలోని సమస్యల గురించి ప్రజలు పెద్దఎత్తున మున్సిపల్ ఆఫీసు ముందు ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, కల్లూరి నాగమణి,పట్టణ కమిటీ సభ్యులు దండుగిరి పల్లెపాటి జయమ్మ, శంకరయ్య, రాజేష్,చిరంజీవి, సంతోష్, మచ్చ నరసింహ,చైతన్యఅర్బన్ కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు రియాజ్, తరుణ్,తాళ్లపల్లి హరీష్, ఎండి.నేహాల్, లింగస్వామి, జలీల్ పాల్గొన్నారు.

వంట కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 26న చలో ఇంద్రపార్క్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 26న బుధవారం హైదరాబాద్‌లోని ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నాకు జిల్లా వ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఆదివారం ఛలో ఇంద్రపార్క్ కార్యక్రమం జయప్రదం కోసం వంటకార్మికుల ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు కోడిగుడ్లను, వంట గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూచార్జీలు పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మధ్యాహ్న భోజనం కార్మికులకు నెలకు రూ.10 వేలు వెంటనే ఇచ్చి తమ హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్‌బేగం, నాయకులు నిర్మల, సంధ్య, మమత, రమ, వరలక్ష్మి, రత్న, జాన్సీ, రూప, మున్ని, లక్ష్మి, రేణుక, వెంకటమ్మ, పారిజాత, పుష్ప, గంగమ్మ పాల్గొన్నారు.

జెంజెడ్ పాఠశాలలో యువజన క్రీడలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జిల్లా యువజన కిడా పోటీలు నెహ్రూయువకేంద్రం, ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం జెఎంజె పాఠశాలలో నిర్వహించారు. ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూల నాగయ్య, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు మంద సోమరాజు క్రీడలను ప్రారంభించారు. వాలీబాల్, కబ్బడి పోటీలలో 18 గ్రామాలు పాల్గొన్నారు. వాలీబాల్ విభాగంలో ప్రథమ బహుమతి శారాజీ పేట, ద్వితీయ బహుమతి ఫ్రెండ్స్ క్లబ్ ఆలేరు జూనియర్ కబడ్డీ ప్రథమ బహుమతి జేఎంజె, ద్వితీయ బహుమతి సెంట్ ఎలిజబెత్ భువనగిరి విద్యార్థులు పొందారు. రెండవ రోజు జరుగు చెస్ క్యారం ఇండోర్‌గేమ్స్ ఫ్రెండ్స్ క్లబ్‌లో నిర్వహిస్తారు. ఇందులో గెలుపొందిన విజేతలకు సాయంత్రం బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ ఆలేరు పట్టణానికి చెందిన ఎండి సర్వర్ కుమార్తె వివాహానికి 5 వేల రూపాయలు, ఆదివారం బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ చేతుల మీదు గా అందజేశారు. ఈ కార్యక్రమంలో షరాబు సంతోష్, కటకం మల్లేష్, ఎండి గోరెమియ, జంగ శ్రీధర్, ఎండి ఫయాజ్ ముర్రల సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ ప్రీతమ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మోత్కూర్



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్, రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షుడు నాగరిగారి ప్రీతమ్ జన్మదిన సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఘనంగా పుట్టినరోజు వేడుకను నిర్వహించిన డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి అనంతరం ఆయనతో పాటు ప్రీతమ్‌నివాసానికి వెళ్లిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శులు జినుకల కనకయ్య, బుషిపాక రమేష్ గార్లతో పలువురు నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తండా సత్తయ్య, చేతరాసి వీరస్వామి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నెపు పద్మ,మార్కెట్ డైరెక్టర్ సమీరుద్దీన్,మండల ఉపాధ్యక్షుడు పమునుగుళ్ల రవి, మండల కాంగ్రెస్ కార్యదర్శులు కొప్పు వెంకన్న బత్తిని శేఖర్,కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్,పురుగుల నర్సింహ, గడ్డం లక్ష్మయ్య,ఆయాజ్,మాజీ యూత్ అధ్యక్షుడు మెంట నగేష్, నిమ్మల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏరసానిపల్లి సందీప్,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్, ఆకుల రవి,మైనార్టీ అధ్యక్షుడు బాబర్ పాల్గొన్నారు.

భువనగిరి : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్‌చైర్మెన్ నాగరిగారి ప్రీతం పుట్టినరోజు పురస్కరించుకొని కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలను ఆదివారం భువనగిరిలో నిర్వహించారు ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ నాగారం శంకర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, నాయకులు కొండాపురం గణేష్, బట్టు సందీప్, ఎండి అసద్, జలీల్ చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు వల్లూరి జాన్ ప్రసాద్ పాల్గొన్నారు.

పుస్తకాల ఆవిష్కరణ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

నేతాజీ యువజన సమాఖ్య గోసుకొండ ఆధ్వర్యంలో శనివారం డా. పాండాల మహేశ్వర్ తెలుగు భాష యశోభూషణం శ్రీ మహేశ్వరీ పద్య కావ్యంల పుస్తక ఆవిష్కరణ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి(భారత జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు), పెసరు లింగారెడ్డి యాదాద్రి జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్(జాతీయసాహిత్య పరిషత్కన్వీనర్), డా.తుర్పుమల్లారెడ్డి మాట్లాడుతూ పాండాల మహేశ్వర్ తెలుగు భాష అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు భవిష్యత్తులో తెలుగు భాష అభివృద్ధికి ఆకాంక్షించారు.ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. పోరెడ్డి రంగయ్య యాదాద్రి జిరసం అధ్యక్షులు బండిరాజుల శంకర్ తెలంగాణ జానపదం కళల అధ్యక్షులు, రావిరాల స్వామి తెలుగు లెక్చరర్ గోసుకొండ గ్రామ సర్పంచ్ లావణ్యాదేవేందర్‌రెడ్డి, నాంపల్లి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ సభ్యులు తెలంగాణలో ఉన్న ప్రముఖ కవులు రచయితలు ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవడం జరిగింది. ఈ రెండు పుస్తకాలను మహేశ్వర్ సార్ సొంత గ్రామమైన గోసుకొండలో ఆవిష్కరించి నందుకు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేయడం జరిగింది..డా. పాండాల మహేశ్వర్ తెలుగు భాషా అభివృద్ధికి చేస్తున్న కృషిని పలువురు వక్తలు కొనియాడారు ఘనంగా సన్మానించారు.



ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-చౌటుప్పల్

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం చౌటుప్పల్ మండలపరిధిలోని ఎల్లగిరి గ్రామంలోని రిక్కల సత్తిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఆ పార్టీ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ అధ్యక్షతన పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో మునుగోడు గడ్డపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు దూడల బిక్షంగౌడ్, రమణగోని శంకర్, కడారి కల్పన, కంచర్ల గోవర్ధన‌రెడ్డి, పాలకుర్ల జంగయ్యగౌడ్, ఉడుగు యాదయ్యగౌడ్, చినుకని మల్లేశ్, కంది లక్ష్మారెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, కాయితి రమేశ్‌గౌడ్, బాతరాజు సత్యం, భాస్కర్ పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



వ్యవసాయ భూమి వద్ద తగాదాలతో ఒక వ్యక్తి మన స్థాపనకి గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. రూరల్ సీఐ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన ఎలకొండ సంజీవరెడ్డి, ఎలకొండ నరేందర్ రెడ్డి లు ఇద్దరు సొంత అన్నదమ్ములు. ఎలకొండ నరేందర్ రెడ్డి కి సంబంధించిన వ్యవసాయ బావి వద్ద పైపులు పగలగొట్టడంతో తన పైపులు సంజీవరెడ్డి కుమారుడు నవీన్ రెడ్డి పగలకొట్టాడని పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టగా, నేను పలగొట్టలేదని నవీన్ రెడ్డి చెప్పినప్పటికీ , నీవే కారణమని నరేందర్ రెడ్డి దూషించాడని మనస్థాపానికి గురై నవీన్ రెడ్డి ఆదివారం తెల్లవారుజామున వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకు న్నాడు. కాగా తన ఆత్మహత్యకు నరేందర్ రెడ్డి కారణమని వాయిస్ మెసేజ్ పెట్టినట్లు , తన కొడుకు నవీన్ రెడ్డి మృతికి కారణమైన నరేందర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని అతని తండ్రి సంజీవరెడ్డి ఫిర్యాదు చేశాడు. తండ్రి సంజీవరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

ముస్లింలకు ఘనంగా ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-చండూరు



పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఉన్న చండూరు పట్టణ ముస్లింలకు చండూరు యూత్ కాంగ్రెస్ నాయకులు ఖలీల్ పాష ఆధ్వర్యంలో చండూరు ముస్లిం సోదరులకు, చండూరు పట్టణ కాంగ్రెస్ నాయకులకు మసీదులో ఇఫ్తార్ విందు ను ఏర్పాటు చేశారు. అనంతరం యం.డి .నిరంజన్ అలీ విద్యుత్ రిటైర్డ్ లైన్ ఇన్ స్పెక్టర్ శాలువాలతో పట్టణ కాంగ్రెస్ నాయకులను ఘనంగా సన్మానించారు. అనంతరం మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కులమతాలకు అతీతంగా రంజాన్ పండుగను జరుపుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కోడిగిరి బాబు, కోడి శ్రీనివాసులు, దోటి వెంకటేష్ యాదవ్, నల్లగంటి మల్లేశం, కలిమికొండ జనార్దన్, మారయ్య, మాస కృష్ణ, ఇరిగి వెంకన్న, బెల్లంకొండ శేఖర్, ఆంజనేయులు,మత గురువు ముజాహిద్ ,ఖమ్రుద్దీన్ ,కరెంటు షరీఫ్ పాష, సయ్యద్ జావెద్, ఎజాస్ ,సాదక్ , రహీం బాబా, జిన్నా, హైమద్, జమీల్, సజ్జు, వాజిద్, చాంద్‌పాషా, గౌస్‌మియా పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన ప్లాట్లకు పత్రాలు అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేరు పురపాలక సంఘంలో ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన ప్లాట్ల యాజమానులకు ప్రొసీడింగ్ కాపీలను ఆదివారం మునిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపులు 25శాతం తగ్గింపు అవకాశం కల్పించినదని, సదవకాశాన్ని లేఅవుట్ ఓనర్లు, ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 31వతేది వరకు ప్లాటు ను క్రమబద్దీకరణించ బడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీఓ ఆర్.వీరస్వామి, మేనేజర్ బి.జగన్మోహన్, కార్యాలయ సిబ్బంది ప్లాట్ల యజమానులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని టేకులసోమారంలో ఆదివారం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టంలో మంజూరైన రూ.10 లక్షల విలువగల సీసీరోడ్డు నిర్మాణపనులకు మాజీ సర్పంచ్ చేగూరి భిక్షపతి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ ప్రజల దాహార్తి తీర్చడానికి చేగూరి మల్లేషన్న యువసేన సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చేగూరి మల్లేశం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరగొని నర్సింహ్మా ,మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్, నాయకులు నారగోని రాములు, పెద్దులు, యాదయ్య, అజయ్, పరమేష్, బొల్లారం మల్లేష్, ఏసూరి మల్లేశం, గొరిగే వెంకటేష్ , నరగొని రాజు, పడమటి గణేష్ రెడ్డి, మురళి, మల్లేషన్న యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆదినారాయణ కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

మండల కేంద్రానికి చెందిన రాగటి ఆదినారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నవిషయంతెలుసుకున్న,ఆదినారాయణ తో కలిసి 2000-2001 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న తోటి స్నేహితులు ఆదినారాయణ కుటుంబాని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి, 70 వేల రూపాయల ఆర్థికసాయం అందజేసి కుటుంబానికి స్నేహితుల ఎఅండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో చెరుకు వెంకటేశ్వర్లు, రాగటి సత్యనారాయణ, ఏలగంధుల శ్రీనివాస్, ఎద్దు మచ్చగిరి, యాస రవి, మురారిశెట్టి వెంకటేశ్వర్లు, పొన్నబోయిన మహేష్, కుర్రెముల ప్రసాద్, బూడిద రాజు, మేకపోతుల స్వామి, బబ్బురి నాగరాజు, మహేశ్వరం ఆనంద్, వెల్మకన్నె ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

గౌడసంఘ భవనం నిర్మించాలి

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాకేంద్రంలో గౌడ సంఘ భవనం నిర్మించాలని తెలంగాణ గౌడ సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్ డిమాండ్ చేశారు.ఆదివారం భువనగిరిలో తెలంగాణ గౌడసంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.జిల్లాకేంద్రంలో ఉన్న ఎక్సైజ్‌శాఖ కార్యాలయానికి జిల్లావ్యాప్తంగా వచ్చే గీతకార్మికులకు స్వంత భవనం లేక ఇబ్బందులు గురవుతున్నారన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లాకేంద్రంలో వెయ్యిగజాల స్థలంలో గౌడసంఘం స్వంత భవనం నిర్మించాలన్నారు.త్వరలో తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించుకుని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌లకు వినతిపత్రం అందజేస్తామన్నారు.జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరును నామకరణం చేస్తామని గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన మాటను నిలబెట్టుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి రమేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు చిగురుపల్లి సోమయ్యగౌడ్, కోశాధికారి పుట్ట రవికుమార్‌గౌడ్, సహాయ కార్యదర్శి నరేష్‌గౌడ్, భువనగిరి మండల అధ్యక్షుడు మాజీ సర్పంచ్ నాగెల్లి సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

వన్ నేషన్-వన్ ఎలక్షన్ మండల స్థాయి కార్యశాల

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం హనుమాపురం గ్రామంలో మండల కన్వీనర్ వడ్డబోయిన వెంకటేష్ అధ్యక్షతన వన్‌నేషన్...వన్ ఎలక్షన్ మండల స్థాయి కార్యశాల నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కో కన్వీనర్ కీసరి తిరుమలరెడ్డి పాల్గొని దేశంలో వన్ నేషన్ -వన్ ఎలక్షన్ తో భారతదేశానికి కలిగే ప్రయోజనాలను వివరించి ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చీర్లా సురేష్‌రెడ్డి, కో కన్వీనర్ నల్లమస శేఖర్‌గౌడ్, మండల ప్రధానకార్యదర్శి మాటూరి అనిల్‌గౌడ్,జిల్లా యువ మోర్చ ప్రధాన కార్యదర్శి బుర్గు మణికంఠ, సీనియర్ నాయకులు క్యాసాని శ్రీనివాస్,మట్ట ఆంజనేయులు, సాదినేని ఉపేందర్, భువనగిరి సిద్ధు, బాల్నారసింహ ఎర్రబోయిన జ్ఞానేశ్వర్, తోటకూర వెంకటేష్,గజ్జి నరేష్, గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు బాలకృష్ణ, నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.



కృషి ఐటీఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-భువనగిరి

కృషి ఐటీఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రేణుక ఎల్లమ్మ తల్లి టెంపుల్ దగ్గర ఎస్వీ కన్వెన్షన్ హాల్లో 2010-2012 బ్యాచ్ విద్యార్థులు రీ యూనియన్ ప్రోగ్రాం ను ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆత్మీయంగా ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పుష్కరకాలంలో అందరూ జేవీఎమ్, డిఫెన్స్ ఆర్మీ, నావి లలో మరియు సెల్ఫ్ ఫైనాన్స్ సంస్థలలో, దేశ విదేశాలలో కృషి ఐటిఐ లో కోర్సు పూర్తి చేసిన వెంటనే ఎంతో విజయవంతంగా గవర్నమెంట్ సంస్థలలో విధులు నిర్వహిస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయుటకు కృషి ఐటిఐ పూర్వ విద్యార్థులు 2010-12 విద్యా సంవత్సరం విద్యార్థులు హరీష్, జ్ఞానేశ్వర్‌బాబు, వినయ్ కృష్ణ ఉందన్నారు. కృషి ఐటిఐ చైర్మెన్ దరిపల్లి నవీన్‌కుమార్ మాట్లాడుతూ ఫౌండర్ దరిపల్లి అనంతరాములు స్థాపించిన సంవత్సరం నుండి ఎదుర్కొన్న ఒడిదుడుకులను వివరించారు. కృషి ఐటిఐ స్థాపించి 1981 నుండి 2025 వరకు ఎంతోమంది గవర్నమెంట్, ప్రైవేట్ సంస్థలలో, దేశ విదేశాలలో ఉద్యోగాలు సాధిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.పూర్వ అధ్యాపకులు మోహన్‌రెడ్డి, పాండురంగం, అశోక్, దేవేందర్ పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తదనంతరం విద్యార్థుల ఆటపాటలతో రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఇలాంటి రోజులు మళ్లీ రావని పుష్కరకాలంగా కలిసి మెలిసి చదువుకున్న వారి యొక్క అనుభవాలను నెమరేసుకున్నారు.తదనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ప్రసాద్‌కు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన భూక్యా ప్రసాద్‌నాయక్ సిద్దిపేట ప్రభుత్వ పాఠశాలలో 9వ, తరగతి చదువుతూ ఇండియా అకాడమీలో మౌంటెన్ బై సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ జాతీయ స్థాయిలో ఎంపికై ఈనెల 28, 29 తేదీలలో హర్యానా వెళ్తుండగా ఆదివారం తన వంతు సాయంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి ముడావత్ రవీందర్‌నాయక్ రూ.3వేల ఆర్థికసాయం అందజేయడంతో పాటు అభినందించారు. ఈ కార్యక్రమంలో భూక్యా గణేష్‌నాయక్, భూక్యా వినోద్‌నాయక్, భూక్యా ప్రవీణ్‌నాయక్, శివకుమార్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి

నవతెలంగాణ-భువనగిరి

నేటి యువత డ్రగ్స్, బెట్టింగ్‌కు పాల్పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు పేరబోయిన మహేందర్ వస్తువుల అభిలాష్ అన్నారు.జిల్లాకేంద్రంలోని సీపీఐ కార్యాలయ ఆవరణలో ఆయా సంఘాల ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవుల 94 వ వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్,పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, నాయకులు దాసరి లక్ష్మయ్య, యువజన విద్యార్థినాయకులు పల్లెపాటివంశీ, పుల్లూరు సురేష్, తేజ, ముదిగొండ రాగూర్, అంకం నగేష్, అనంతుల నరసింహ, అర్జున్, ఎర్నోస్ పాల్, మనోహర్, సాయి కిరణ్, లక్ష్మణ్, అనంతుల నరసింహ, తోటకూర శేఖర్, కంబాల రాజు పాల్గొన్నారు.

మోటకొండూరు: మండలకేంద్రంలో విప్లవయోధుడు భగత్‌సింగ్, రాజ్‌గురు,సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, ఏఐవైఎఫ్ మండలఅధ్యక్షుడు బీరకాయల మధు వారి చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వట్టిపాముల సునీల్, గడ్డం శ్రీను, ఎత్తరి యాదగిరి,మరికుక్కల మహేష్, కొల్లూరునర్సింహారావు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: డగ్స్, బెట్టింగ్ లకు యువత దూరంగా ఉండాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు కోరారు.యాదగిరిగుట్ట సీపీఐ కార్యాలయ ఆవరణలో ఏఐవైఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్,సీపీఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్,మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్,మాజీ కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మండల కార్యవర్గ సభ్యులు గోపగాని రాజు,పేరబోయిన బంగారు,అనంతుల నరసింహ,రావుల శ్రీను,తోటకూర శేఖర్,కంబాల రాజు,సత్యం,సంగి అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని నేతాజీ యువజన సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు రుద్ర రాములు,దేశిడి నరేందర్ రెడ్డిలు కోరారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ వారి సహకారంతో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని నేతాజీ యువజన సమాఖ్య వ్యవస్థాపక సభ్యులు ప్రారంభించారు.50 మందికి పైగా యువకులు ఈ రక్తదానం చేశారు. అదేవిధంగా సాయంత్రం 7 గంటలకు మండల కేంద్రంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సమాఖ్య కన్వీనర్ పందుల కార్తీక్‌గౌడ్,కో కన్వీనర్లు గంగాపురం సాయిగౌడ్, మొగుదాల ప్రదీప్ గౌడ్,చిలువేరు కుమారస్వామి, చిలువేరు మల్లికార్జున్, సభ్యులు చిలువేరు సురేష్,చిలివేరు సంజీవ,నరేందర్,శేఖర్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు బచ్చనగోని గాలయ్య, కరిమిద్దె శ్రీనివాస్,దుబ్బాక భాస్కర్,చిలువేరు అంజయ్య, ఉప్పల లింగస్వామి,కొనెడ్డి నరసింహ, కలకొండ సంజీవ, కొండూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎం : మండలంలోని కాప్రాయ పల్లి గ్రామంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలకార్యదర్శి వేముల భిక్షం, గ్రామ శాఖ కార్యదర్శి ఎండి ముజ్జు నాయకులు పి.భిక్షపతి, సోమయ్య, యాదిరెడ్డి, నవీన్, సత్యనారాయణ, సీతారాములు, అంజయ్య, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ఆలేరు మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు శుద్దేవుల 94వ వర్ధంతి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నిర్వహించారు. నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్, నాయకులు వడ్డేమాన్ బాలరాజు, ఘనగాని మల్లేష్ ,తాళ్లపల్లి గణేష్,చేన్న రాజేష్ , కాసుల నరేష్ ,మోరిగాడి లక్ష్మణ్, మోరిగాడి అంజయ్య యాసారపు ప్రసాద్, ఘనగాని రాజు , బర్ల సిద్ధులు ,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పుట్టల విద్యా సాగర్ , సాయికుమార్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: మండల కేంద్రంలో భగత్ సింగ్ ,రాజ్ గురు, సుకదేవ్ ల 94 వ వర్ధంతి బాలుర గిరిజన సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు పుట్టల విద్యాసాగర్,కాసుల నరేష్, సాయికుమార్,శ్రీనాథ్,కుమార్, మహేష్,రామ్,లక్ష్మణ్ హాస్టల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిములకు రంజాన్ తోఫా పంపిణీ

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం కుటుంబాలకు ఆర్ఎస్‌కె ఫౌండేషన్ అధినేత సామాజికవేత్త ,బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో ఉన్న మజీద్ ఏ అబ్బుల్లా వద్ద నిత్యావసర సరుకులను 110మంది కుటుంబసభ్యులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు జనగాం పాండు, మాజీ సింగిల్ విండో చైర్మెన్ ఎద్ద సత్తిరెడ్డి, మాజీ జెడ్పీటీసీలు సుబ్బూరి బీరు మల్లయ్య, సందెల సుధాకర్, మాజీ ఎంపీపీలు కేశపల్లు రమేష్, అతికం లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం ఓం ప్రకాష్ గౌడ్, భువనగిరి టౌన్ పార్టీ అధ్యక్షులు కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మదర్‌డెయిరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ అబ్బగాని వెంకట్‌గౌడ్, తాజ్‌పూర్ మాజీ సర్పంచ్ బొమ్మారం సురేష్, అనంతారం మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్, నాయకులు ఓరగంటి రమేష్ గౌడ్, కుతాటి సురేష్, వల్లపు విజయ్‌కుమార్, పల్లెపాటి రవికుమార్, రాంపల్లి బాతుకు, అశోక్ పాల్గొన్నారు.

సామాన్యులకు ఉపయోగం లేని బడ్జెట్

నవతెలంగాణ-రాజపేట

సామాన్యులకు ఉపయోగం లేని బడ్జెట్‌గా ఉన్నదని బీజేపీ రాష్ట్ర నాయకుడు నీరటి చంద్రమోహన్ ఆరోపించారు. ఆదివారం రాజపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు.ఆరు గ్యారంటీ పథకాలు, 420 హామీలతో కాలయాపన చేస్తున్నారన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ అబద్దాల వర్షం కురిపించారన్నారు. ప్రజలకు న్యాయం చేసేలాగా బడ్జెట్ లేదన్నారు. పదే పదే ఊకదంపుడు ఉపన్యాసలే గాని రైతులకు న్యాయం చేయడం లేదన్నారు.

మోత్కుపల్లి బాలకృష్ణను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండల లోని నమిల గ్రామానికి చెందిన మోత్కుపల్లి బాలకృష్ణ ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. హైదరాబాద్‌లోని మెడిసిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనును మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు.పరామర్శించిన వారిలో రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు తుంగ బాలు, పార్టీ మండలఅధ్యక్షులు సట్టు తిరుమలేష్, సందిలబాస్కర్‌గౌడ్, పల్లె సంతోష్‌గౌడ్, మన్నె ప్రభాకర్ వరిమడ్ల బాలకృష్ణ, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నగదు బహుమానం

నవతెలంగాణ-భువనగిరి

విద్యార్థులు క్రమశిక్షణతో ఇష్టపడి చదివితేనే తమ అనుకున్న లక్ష్యాలను అందుకుంటారని గ్రంథాలయ సంస్థల జిల్లా చైర్మెన్ అవేస్‌చిస్తి అన్నారు. ఆదివారం స్థానిక విద్యానగర్‌లో ఎంఏ రహీం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు పదవ తరగతి ఇంటర్ విద్యార్థులకు నగదు పంపిణీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఖాజా బషీరుద్దీన్, ఇక్బాల్ చౌదరి,అమీన్, మైమాన్, ఎండీ సాజిద్, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ పాల్గొన్నారు.

నిరుపేద లారీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని పుట్టగూడెం గ్రామానికి చెందిన ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మాలోత్ రాంజీ నాయక్ బీబీనగర్ మండలం జియపల్లి తండాకు చెందిన ధరావత్ లచ్చిరాంనాయక్ లారీ డ్రైవర్.ఇటీవల ప్రమాదంలో గాయాలవ్వడంతో గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ చనిపోగా అంత్యక్రియలు చేయలేని స్థోమతలో ఉన్నారని తెలుసుకుని ఫోన్ పే ద్వారా తన వంతుగా ఆర్థికసాయం చేశారు.